ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శుక్రవారం 27-03-2026 పేజీలు : 16

## అవినీతి కేసులో
# ఎస్ఐ అరెస్ట్



మామడ :మార్చ్ 26:విజన్ ఆంధ్ర జిల్లా మమడ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై అశోక్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

10 పేజీలో...

# మంత్రికి ధన్యవాదాలు

## బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ మరమ్మత్ పనులపై స్పందించిన మంత్రి

**ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను వ్యవసాయ సలహాదార్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలుపగా నే స్పందించిన మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు ......**



బాన్సువాడ మార్చి 26 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ పై గురువారం స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్. తెలంగాణ శాసన సభ భవనం లోని కమిటీ హాల్ లో రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ తో భేటీ అయిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భం గా పోచారం. మంత్రి పొన్నం తో మాట్లాడుతూ. ప్రతి రోజూ వేయిల మంది ప్రయాణికుల తో రాకపోకలు సాగించే నియోజకవర్గ కేంద్రమైన బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరి ప్రమాద భరితం గా తయారవడం తో వెంటనే బాన్సువాడ బస్టాండ్ మరమత్తు పనులు చేయించాలని రవాణా శాఖ మంత్రి ని కోరిన పోచారం. వెంటనే మంత్రి పోచారం వినతి పై సానుకూలం గా స్పందించి త్వర లో నే బస్టాండ్ మరమ్మత్తు పనులు కొనసాగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం లో రవాణా శాఖ ప్రిన్సిపుల్ సెక్రటరీ వికాస్ రాజ్ గారు, ఆర్టిసి ఎండి వై నాగిరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో భోజనంపై కలెక్టర్
# ఆగ్రహం

**- శేరిపల్లి బందారం గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నాణ్యతలో లోపాలపై హెచ్చరిక**



11 పేజీలో...

# ఫీ'జులుం' ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ

- నిబంధనలు బేఖాతర్ -
- ఖర్చులతో చదువులు భారం
- నర్సరీకి ఏడాదికి రూ.25వేలు! -
- స్కూల్ ఫీజు కడితేనే తరగతి గది లోకి...
- కాన్వెంట్లలో వసతులు అంతంతే..
- ఇష్టారాజ్యంగా పెంచుతున్న యాజమాన్యాలు..
- కిమ్మనని విద్యాశాఖ




5 పేజీలో...

## రూ.560 కోట్లతో తెలంగాణ ప్రభుత్వం
# భద్రాద్రి అభివృద్ధి



**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**-ఏ ఒక్కరి చేతిలో పార్టీ బందీగా లేదు...డీసీసీ అధ్యక్షుడు సత్యనారాయణ**

నేలకొండపల్లి, మార్చి 26 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం భద్రాచలం దేవాలయం ను రూ.560 కోట్ల తో అభివృద్ధి చేస్తుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

8 పేజీలో...

# సైబర్ నేరాలపై అవగాహన

**- చిలుకూరు ఎస్సై హనుమ నాయక్**

16 పేజీలో...

## తాగునీటి పైప్లైన్ కు మోటార్లు అమర్చితే
# కఠిన చర్యలు

**- మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు**

2 పేజీలో...

## భైంసా ప్రభుత్వ కళాశాలలో
# నూతన కోర్సులు ప్రారంభం

భైంసా :మార్చ్ 26:విజన్ ఆంధ్ర. భైంసా లోని లోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని రెండు నూతన కోర్సులను ప్రవేశపెడుతోంది. ఇందులో బీ.కామ్ లో BFSI, బీఎస్సీ లో డైరీ & పౌల్ట్రీ సైన్స్ లో-రాజుభూ కోర్సులు ఉన్నాయి.

కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య తెలిపిన వివరాల ప్రకారం, బీ.కామ్ విభాగంలో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (దీఛీ×) కోర్సును, బీఎస్సీ విభాగంలో డైరీ మరియు పౌల్ట్రీ సైన్స్ లో అప్రెంటిన్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ (రాజుభూ) ప్రారంభించనున్నారు. ఈ కోర్సులు విద్యార్థులకు పరిశ్రమ-ఆధారిత శిక్షణను అందించేందుకు ఉద్దేశించబడ్డాయి. ఈ కోర్సులు మూడు సంవత్సరాల కాలవ్యవధి కలిగి ఉంటాయి. ఇవి యూజీసీ మరియు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (చీజూ-2020) మార్గదర్శకాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. కోర్సు నిర్మాణంలో భాగంగా, విద్యార్థులు రెండు సంవత్సరాలు తరగతి గది బోధనలో పాల్గొంటారు. మూడవ సంవత్సరం తప్పనిసరిగా వేతనంతో కూడిన ఉద్యోగ శిక్షణ (ఆన్ జాబ్ ట్రైనింగ్) పొందాల్సి ఉంటుంది.

## ఆత్మీయ మిత్రునికి అంతిమ వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే



స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 26, (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఆత్మీయ మిత్రుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి పార్థివ దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అశ్రునయనాలతో నివాళు లు అర్పించారు. నరేందర్ రెడ్డితో ఉన్న 30 ఏళ్ల అనుబంధాన్ని గుర్తు చేసుకొని కన్నీరు పెట్టుకున్నారు. అంతిమ యాత్రలో పాడె మోసి ఆఖరి మజిలీ తెలిపారు. శోకసంద్రంలో మునిగిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నరేందర్ రెడ్డి లోటు ఎవరూ పూడ్చలేనిదని కుటుంబ సభ్యులు ఇలాంటి కష్ట సమయంలోనే మనో ధైర్యాన్ని కోల్పోకూడదని భరోసా నింపారు. నా 30ఏళ్ల రాజకీయ జీవితంలో నా వెంటే ఉంటూ నాకు అండగా నిలిచిన నరేందర్ రెడ్డిని కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి చేసిన మార్లబీడు సర్పంచ్ ఆనంద్

గద్వాల మార్చి26(విజన్ ఆంధ్ర) : ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో, గ్రామ పెద్దల అండతో గ్రామ అభివృద్ధికి పాటుపడు తానని మార్లబీడు గ్రామ సర్పంచ్ ఆనంద్ అన్నారు. గురువారం దాదాపుగా పది లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆనంద్ మాట్లాడుతూ ,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడు తానని నన్ను ఎంతో నమ్మకంతో గెలిపించిన మా గ్రామస్తుల రుణము తీర్చుకుంటానని తెలిపారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రతి సమస్యను గుర్తించి వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మార్లబీడు గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయ అనుభవం లేకపోయినప్పటికీ గ్రామ పెద్దల సలహాలు, సూచనలు తీసుకొని ముం దుకు సాగుతానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాల నర్సింహులు, పంచాయతీ కార్యదర్శి సరిత, రిటైర్డ్ హెడ్మాస్టర్ శేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, మార్లబీడు దేవదాసు, రమణయ్య, ఏసన్న, మేస్త్రి తిమోతి, గోపి, రాము, తదితరులు పాల్గొన్నారు.




## జీవశాస్త్రంలో మెరుగైన ఉపాధి అవకాశాలు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 26, (విజన్ ఆంధ్ర) : విస్తృత పరిధి కలిగిన జీవశాస్త్రం భవిష్యత్ లో అద్భుత అవకాశాలు కల్పిస్తుందని నేటితరం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ వి ప్రణీత అన్నారు. గురువారం మున్సిపల్ శివారులోని పిఎంఎస్ హెచ్ఎస్ఐ తెలంగాణ మోడల్ స్కూల్ లో కెరీర్ గైడెన్స్ మరియు కౌన్సెలింగ్ సదస్సు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ ప్రణీత మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా జీవశాస్త్రంలో కొత్త కొత్త ఆవిష్కరణలు రాబోతున్నాయని అన్నారు. నూతన పరిశోధనలకు అవకాశం ఏర్పడుతుందని వాటి ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయని తెలిపారు. చిన్న వయసులో విద్యార్థులు తమ కెరీర్ పై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో సులువుగా లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు సయిరా బేగం ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైప్లైన్ కు మోటార్లు అమర్చితే కఠిన చర్యలు
### - మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు



అలంపూర్ మార్చి 26 (విజన్ ఆంధ్ర) : మిషన్ భగీరథ కొళాయి పైపుల నుంచి సరఫరా చేసే తాగునీటిని వినియోగించుకునే ప్రజలు వాటికి మోటార్లను అమర్చితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అయిజ పట్టణ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు,ఏఈ రాజశేఖర్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలం కావడంతో నీటి కొరత ఏర్పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా మోటార్లను అమర్చిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకే రోజు ఏడు సాధారణ కాన్పులు
## స్టాఫ్ నర్స్ జి. చంద్రకళ



అలంపూర్ మార్చి 26 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ జి. చంద్రకళ నేతృత్వంలో ఒకే రోజు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఏడు సాధారణ కాన్పులను చేశారు. డిఎంహెచ్ఓ, మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీలకు 99 శాతం నార్మల్ డెలివరీలు చేయాలి, మిగిలిన 1% జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయాలనే ఆదేశాలు ఉన్నాయి. ఉన్నతాధికారుల సలహాల సూచనలను మేరకే సాధారణ కాన్పులు చేయడం సాధ్యమైందని అన్నారు.ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సిబ్బంది ఆమెను అభినందించారు. ఈ విషయం డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున నార్మల్ డెలివరీలు మా సిబ్బంది చేస్తున్నారు. జిల్లాలోనే ఎన్నోసార్లు ముందుండి అవార్డులు అందుకున్నారని గుర్తు చేశారు.

## బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పోరు దీక్ష పోస్టర్ ఆవిష్కరణ చేసిన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

అలంపూర్ మార్చి 26 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ నివాసం వద్ద బిఆర్ఎస్ విద్యార్థి విభాగం (బిఆర్ఎస్వీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోరు దీక్ష కార్యక్రమ పోస్టర్‌ను మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా ఆవిష్కరించారు.

రాష్ట్రంలోని విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, అలాగే నిరుద్యోగుల కోసం కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ పోరు దీక్షను చేపడుతున్నారు. ఇందులో భాగంగా మార్చి 30వ తేదీ సోమవారం రోజున జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం ముందు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. కావున బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యగలరని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, మల్లికార్జున రెడ్డి, గుడిదొడ్డి హనుమంత రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ మాస్టర్ మధు కుమార్( న్యాయవాది), కౌన్సిలర్లు, బిఆర్ఎస్వీ యూత్ విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థి, నిరుద్యోగ లోకానికి అండగా ఉంటామని ప్రకటించారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ హక్కుల సాధన కోసం మార్చి 30న జరిగే ఈ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.



# నవోదయ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి పాఠశాల విద్యార్థి వైష్ణవి ఎంపిక




పాపన్నపేట, మార్చి 26, విజన్ ఆంధ్ర; పాపన్నపేట మండలంలోని నార్సింగి శ్రీ సాయి పాఠశాల లో చదువుతున్న వైష్ణవి ఇటీవల విడుదలైన నవోదయ పరీక్ష ఫలితాలలో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేష్ యాజమాన్యం తెలిపారు విద్యార్థి వైష్ణవి పట్ల ఉపాధ్యాయులు నందిత, మానస,హరికృప,నిహారిక, వర్షశ్రీ, లాస్య,మధురిమ, ప్రముఖ్ వరుణ్ గౌడ్,విజ్ఞాన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు

# శ్రీ సాయి పాఠశాల నుండి 9 మంది గురుకుల పాఠశాలకు ఎంపిక



పాపన్నపేట, మార్చి 26, విజన్ ఆంధ్ర; ఇటీవల విడుదలైన గురుకుల ఫలితాలలో పాపన్నపేట మండలం నార్సింగి శ్రీ సాయి పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ తో పాటు యాజమాన్యం తెలిపారు. గురుకుల ప్రవేశ పరీక్షకు 11 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయగా 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఉపాధ్యాయులు నందిత, మానస,హరికృప,నిహారిక, వర్షశ్రీ ,లాస్య,మధురిమ, ప్రముఖ్ వరుణ్ గౌడ్, విజ్ఞాన్ రెడ్డి విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు

# ఇసుక డంప్ లు సీజ్ చేసిన రెవెన్యూ, పోలీస్ అధికారులు



గద్వాల మార్చి 26(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బల్గెర గ్రామ శివారులో అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపులను గురువారం రెవెన్యూ అధికారులు గుర్తించారు. అధికారుల అనుమతులు లేకుండా గ్రామ శివారులో ఒకే చోట దాదాపు అయిదు టిప్పర్ల వరకు నిలువ చేసిన ఇసుకను పోలీసుల సహాయంతో విచారణ జరిపి సీజ్ చేసినట్లు తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను తవ్వినా, తరలించినా చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎస్ఐ, శేఖర్ గౌడ్, ఆర్ఐ, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల ఎదుగుదలకు కృషి చేయాలి...

## సర్పంచ్ రవి..

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 26) పశువుల ఎదుగుదలకు అభివృద్ధికి పాడి రైతులు, రైతులు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ కొంకటి రవి అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని రాజాపూర్ గ్రామంలో మొలంగూర్ పశు వైద్యశాల అధికారి వి మాధవరావు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి పశువులకు గాలి కుంటూ నివారణ టీకాలను ఉచితంగా వేశారు. ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి సర్పంచ్ రవి మాట్లాడారు. పాడి రైతులు, రైతులు పశువుల పెంపకానికి ప్రత్యేకంగా కృషిచేసి పశువుల ఎదుగుదలకు పశువుల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి మాధవరావు, సిబ్బంది సందీప్, అమర్, సాయి కిరణ్, అజహార్ ,గోపాలమిత్రలు శ్రీనివాస్, మొండయ్య ,రైతులు ఉన్నారు.

# మహిళా సమాఖ్య కార్యాలయం పనులు నత్తనడక...

## మూడేళ్లు కావస్తున్న ప్రారంభం కానీ మిగులు పనులు..

## ఇబ్బందుల్లో మహిళా సంఘ సభ్యులు...

## త్వరగా పూర్తి చేయాలి...



విజన్ ఆంధ్ర ( శంకరపట్నం మార్చ్ 26) గ్రామ మహిళ సమాఖ్య గ్రామ శాఖ భవనం నిర్మాణం పనులు నత్తనడకన కొనసాగడంతో ఆ గ్రామ మహిళా సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల చింతల పల్లె గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నాటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామపంచాయతీ భవనం, దానిపైన గ్రామ మహిళా సమైక్య భవనం నిర్మాణం కు ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్ డీ ఎఫ్ నిధుల నుండి 8 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసి, గ్రామపంచాయతీ కార్యాలయం, పైన మహిళా సమైక్య భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టాడని,2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, అధికారం కోల్పోయి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ఏర్పడి మూడేళ్లు కావస్తున్న, పాలకులు మాత్రం గ్రామపంచాయతీ కార్యాలయం కు మిగిలిపోయిన పనులను పూర్తిచేసి, నేటి పాలకులు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టి ఇటీవల ప్రారంభించి, మహిళా సమైక్య భవనం పనులను పట్టించుకోవడంలేదని మహిళా సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కూడా ఉందని, ఇప్పటికైనా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని మహిళా భవన నిర్మాణంకు కృషి చేయాలని మహిళా సంఘ సభ్యులు కోరుచున్నారు.

పనుల నిలిపివేతపై పంచాయతీ రాజ్ ఏఈ మల్లేశం ను వివరణ కోరగా, మహిళా సంఘ భవనం పనులు నిలిపివేయడం వాస్తవమేనని, నూతనంగా మహిళా సంఘం మిగులు పనుల కోసం కాంట్రాక్టర్ కు అగ్రిమెంట్ కూడ చేయడం జరిగిందని త్వరలో చింతల పల్లె గ్రామంలో గల మహిళా సమైక్య భవన పనులు ప్రారంభించి భవన నిర్మాణం పూర్తి చేసి మహిళలకు వినియోగానికి అందుబాటులోకి తీసుకువస్తామని ఏఈ మల్లేశం వివరణ ఇచ్చారు.

# వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత కరెంటును అందించాలి..

- కరెంటు కోతలతో రైతులకు వాతలు పెట్టడం మంచి పద్ధతి కాదు
- గజ్వేల్ బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి



కుకునూరుపల్లి, మార్చి 26,విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 18గంటల పాటు నాణ్యమైన ఉచిత కరెంటు ను అందించాలని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల పరిధిలోని మెదినీపూర్ సబ్ స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు ఆందోళనకు దిగారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతాప రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు.. అమలు కానీ హామీలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ రైతులను పట్టించుకోవడంలో, కరెంటు ను అందించడంలో విఫలం అయిందన్నారు. ఎండాకాలంలో రైతుల పొలాలకు నీళ్లు అందక, కరెంటు అందక ఎంతో ఇబ్బంది పడుతున్న, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు ముందుకు సాగలేదని, రైతే రాజ్యానికి వెన్నెముకన్నారు. రైతులకు పెట్టుబడి కి అందించే సహాయం సకాలంలో అందడం లేదని వారు విమర్శలు చేశారు. రైతు భరోసా పేరులోనే రైతుకు భరోసా ఇవ్వాలనే అర్థం ఉందని, పంటలు వేస్కునే ముందు అందించే డబ్బులను రైతులకు సకాలంలో అందించకపోతే అది రైతు భరోసా ఎలా అవుతుందో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు ఆలోచన చేసుకోవాలని ఎద్దేవా చేశారు. అనంతరం విద్యుత్ శాఖ డీఈ కి రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్, ఎన్ఆర్ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోల సద్గుణ, బచ్చలి మహిపాల్, కోల రవీందర్, మల్లం ఐలయ్య, కిరణ్ చారి, సర్పంచ్ లు ఆకుల భద్రప్ప, సంపత్ యాదవ్, మధు మోహన్, సున్నం సుదర్శన్, రమేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలి

తుంగతుర్తి మార్చి 26 ( విజన్ ఆంధ్ర) : తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అభయహస్తం పేరుతో ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో మహిళలకు రూ.2500, వికలాంగులకు రూ.6000, వృద్ధులకు రూ.4000, రైతులకు రూ.15000, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు విద్యాభరోసా కార్డు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన మాటలు ప్రభుత్వం మరిచిపోయిందని అన్నారు. ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే ప్రైవేట్ సభ్యుల బిల్లుకు ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని కోరారు.ఏప్రిల్ నెలాఖరు వరకు కాల్వల్లో నీరు విడుదల చేసి, నోటికాడికి వచ్చిన వరి పంట ఎండిపోకుండా రైతులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రైతు భరోసాను వాయిదాల పద్ధతిలో కాకుండా, యాసంగి పంటకు ఎకరానికి ఆరు వేల రూపాయలు ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేశారు. నాట్ల సమయంలో ఇవ్వాల్సిన సాయం ఇవ్వకుండా కోతల సమయంలో వాయిదాలుగా చెల్లించడం ద్వారా వచ్చే వానాకాలం భరోసాను ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు దొంగరి శ్రీనివాస్, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, నాయకులు మట్టిపెల్లి వెంకటేట్, మన్నూరు పోతరాజు, ఇసాకర్, సతీష్, బెడద రాములు, మాజీ సర్పంచ్ సోమశేఖర్, సైదులు, సరిత, బింగి వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం లో బీఆర్ఎస్ నిరసన



# సుల్తాన్పూర్‌లో అండర్‌గ్రౌండ్ నాలా పైప్‌లైన్ పనులు ప్రారంభం



చౌటకూర్ మార్చి 26 ( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలం పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామంలో అండర్‌గ్రౌండ్ నాలా పైప్‌లైన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చంటి గీత రాణి రమేష్ మాట్లాడుతూ, మెయిన్ రోడ్డు పక్కన ఉన్న మార్కెట్‌కు గతంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. ఈ ప్రభుత్వం ఏర్పడక నూతన ఎన్నికైనా గ్రామ సర్పంచ్ ఇప్పుడు కొత్త నాలాలు వేస్తున్నందున మార్కెట్ మరింత విస్తరించి, వెడల్పు కానుంది , రోడ్డు కూడా వెడల్పు అవుతుందని చెప్పారు. దీనివల్ల రైతులకు పొలాలకు వెళ్లడానికి పక్కన వున్నా గ్రామాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంటి గీత రాణి రమేష్, ఉపసర్పంచ్ మహేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,చిన్నారెడ్డి, మేత ప్రభు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వికాసమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం



**గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులే: వడ్ల నందు**

**- రూ 10 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

మర్పల్లి, మార్చ్ 26 (విజన్ ఆంధ్ర): గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులన్నీ కేంద్ర ప్రభుత్వమే మంజూరు చేస్తోందని వికారాబాద్ జిల్లా దిశా కమిటీ మెంబర్ మరియు బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు, బీజేపీ మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మర్పల్లి మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి ఎంపీ నిధులు, విబిజి రామ్ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన 10 లక్షల సిసి రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో భూమి పూజ చేసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్ల నందు,బిజెపి మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నేరుగా పంచాయతీలకు నిధులు కేటాయిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని తెలిపారు.దేశంలోని ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ గారి సంకల్పం అని ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న డ్రైనేజీలు, సిసి రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వమే నేరుగా మంజూరు చేస్తోంద న్నారు .ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, తుమ్మలపల్లి వంటి గ్రామాలకు నిధులు కేటాయించడం శుభపరిణామన్నారు .రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో పల్లెలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో , జిల్లా నాయకులు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీమంత్ కుమార్, సీనియర్ నాయకులు బలరాం గౌడ్, భద్రాన, గణేష్‌తో పాటు పంచాయతీ వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్‌పూర్ బార్ అసోసియేషన్స్ నూతన కార్యవర్గం




స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 26, (విజన్ ఆంధ్ర) : స్టేషన్ ఘన్‌పూర్ బార్ అసోసియేషన్స్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నికల అధికారి నద్దునూరి చంద్రమౌళి సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడు కనకం రమేష్, ప్రధాన కార్యదర్శి మునిగాల రవీందర్, ఉపాధ్యక్షులు సాల్మన్ రాజు, కోశాధికారి గుర్రపు బాబు, మహిళ ప్రధాన కార్యదర్శి షన్ముఖ కుమారి, లైబ్రరీ కార్యదర్శి శ్రీశైలం, కార్యవర్గ సభ్యులుగా అమరోజు శ్రీనివాస్, మారపాక ప్రలక్ష్మణ్, తాడూరి వనిత, సిద్ధం శ్వేత, గబ్బెట ఉమారాణి, విజయభాస్కర్, అశోక్, అఖిల్ ఎన్నికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కనకం రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నికకు సహకరించిన పెద్దలు, సహచర న్యాయవాదుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అసోసియేషన్స్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. వివిధ సమస్యలతో వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా నావంతు సహాయ సహకారాలు అందిస్తానని రమేష్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీని పలువురు న్యాయవాదులు అభినందించారు.

# సిసి రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ చేసిన కౌన్సిలర్లు ఈరమ్మ మద్దిలేటి, మల్లెపోగ్ జమ్మన్న

అలంపూర్, మాజీ 26 (విజన్ ఆంధ్ర) : ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ సహకారంతో తేదీ 19/07/2025 జీవో ద్వారా నిధులు మంజూరైన 44 లక్షల రూపాయలతో అలంపూరు మున్సిపాలిటీలో ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే రహదారిలో ప్రజల సౌకర్యార్థం నూతన సిసి రోడ్డు నిర్మాణం పనులనుకు నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఈరమ్మ మద్దిలేటి, ఐదవ వార్డ్ కౌన్సిలర్ మల్లెపోగ్ జమన్న భూమి పూజ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా పట్టణ కౌన్సిలర్లు మాట్లాడుతూ

పట్టణ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్న ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఈరమ్మ మద్దిలేటి, ఐదవ వార్డ్ కౌన్సిలర్ మల్లెపోగ్ జమ్మన్న, కాంగ్రెస్ నాయకులు డి. సురేష్ ,



యూ.సుందర్ రాజు, డి.నరసింహ, జాన్ , ఎల్లన్న, బుచ్చన్న, మల్లెపోగు శేఖర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జమ్ములమ్మ, పరశురామ స్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.5,71,439



గద్వాల మార్చి 26 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడ్ లో వెలసిన శ్రీ జమ్ములమ్మ, పరశురామ స్వామి దేవస్థానం నందు గురువారం దేవాదాయ శాఖ గద్వాల డివిజన్ పరిశీలకులు వెంకటేశ్వరి , ఆలయ కార్యనిర్వాహణాధికారి . ఆర్. పురేందర్ కుమార్, యూనియన్ బ్యాంకు మేనేజర్ ,సిబ్బంది, సేవాపరులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి హుండీ లెక్కింపు యందు 30 రోజులకు గాను మొత్తం ఆదాయం రూ.5,71,439 /- అక్షరాల అయిదు లక్షల డెబ్బై ఒకటి వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు ఆదాయం వచ్చినదని, ఇట్టి హుండీ లెక్కింపు యందు వెండి, బంగారం ఏమియు రాలేదని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.పురేందర్ కుమార్ తెలియజేశారు.

# విద్యార్థి రవిచంద్రను సన్మానించిన ఎంఈఓ రాములు దయాల్



అలంపూర్ మార్చి 26 (విజన్ ఆంధ్ర) : నమూనా ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి రవిచంద్రను ఐజ మండల ఇన్చార్జి ఎంఈఓ రాములు దయాల్ సన్మానించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో, నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం సహకారంతో బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమంలో జిల్లాలోని 22 పీఎం శ్రీ పాఠశాలల నుంచి 44 మంది విద్యార్థుల పాల్గొన్నారు . ఈ ప్రోగ్రాంలో ఐజ బాయ్స్ హై స్కూల్ నుంచి రవిచంద్ర రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు ఐజ మండలం ఇన్చార్జి ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు దయాల్, నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శేష పని శర్మ, రాజేందర్ రెడ్డి, భాస్కర్, నర్సింలు, లక్ష్మన్న, వెంకటస్వామి, రామకృష్ణ, తిమ్మప్ప, రాజేందర్, మంజులవాని, ప్రభ, సుధారాణి, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకునికి నివాళి

**హార్ట్ అటాక్‌తో మృతి చెందిన శ్రీనివాసులకు నేతల అశ్రునివాళులు**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 26 మార్చి 2026: కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని బల్రాం నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసులు నిన్న రాత్రి హార్ట్ అటాక్‌తో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన స్థానిక కాంగ్రెస్ నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి శ్రీనివాసులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిత్తరి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు పుస్తకాల రాహుల్, శేఖర్, కరణ్, పరశురామ్, రవి, అనిల్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరూ అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలి... సర్పంచ్ రజిత అశోక్...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 26) : అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ కొయ్యడ రజిత అశోక్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని ఎరడపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పౌష్టికాహారం పై అంగన్వాడీ కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ రజిత అశోక హాజరై మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని,గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ, అంగన్వాడి టీచర్లు ఆయాలు మహిళలు, గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

## మంగాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ గౌడ్

విజన్ ఆంధ్ర హత్నూర : పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తూ వారికి లబ్ధి చేకూర్చేందుకు సీఎంఆర్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని మంగాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ గౌడ్ అన్నారు గురువారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంగాపూర్ గ్రామానికి చెందిన బంటు రవీందర్ గారికి 95 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని కృష్ణ గౌడ్ తెలిపారు లబ్ధిదారులు ఈ సీఎంఆర్ఎఫ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నవీన్ కుమార్ నరసింహులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# విద్యకు తోడ్పాటు విద్యార్థిని ప్రణీతకు ఫీజు అందజేత

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు అండ

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 26 మార్చి 2026: కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన జోగు ప్రణీత (5వ తరగతి)కు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో పాఠశాల ఫీజును అందజేశారు. ప్రణీత తండ్రి జోగు బంగారయ్య ప్రమాదవశాత్తు మరణించడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. దీంతో పిల్లలు చదువుకు దూరమవుతున్నారని విషయం ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె పూర్తి విద్య బాధ్యతను తానే తీసుకుంటానని గత సంవత్సరం హామీ ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకుంటూ ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన 5వ తరగతి ఫీజును కల్వకుర్తిలోని నోబెల్ పాఠశాలలో చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగు రమణమ్మ సత్యనారాయణ, ఉప సర్పంచ్ కంపిల్లా భీమయ్య, దారమోని గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీం తదితరులు పాల్గొన్నారు.



# ఫీ'జులుం' ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ

**నిబంధనలు బేఖాతర్ -**

**ఖర్చులతో చదువులు భారం**

**నర్సరీకి ఏడాదికి రూ.25వేలు! -**

**స్కూల్ ఫీజు కడితేనే తరగతి గది లోకి...**

**కాన్వెంట్లలో వసతులు అంతంతే..**


**ఇష్టారాజ్యంగా పెంచుతున్న యాజమాన్యాలు..**

**కిమ్మనని విద్యాశాఖ**

మెట్ పల్లి మార్చి 26(విజన్ ఆంధ్ర): ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది. మెట్ పల్లి డివిజన్ పరిధిలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి,మెట్ పల్లి పట్టణాల్లోని ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు భారీగా వసూలు చేస్తున్నారు. నర్సరీ నుంచి మొదలు పదో తగరతి వరకూ ఏటేటా రూ.వేలల్లో ఫీజు పెంచుతున్నారు. ఉత్తమ బోధన పేరిట తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు. వివిధ వసతులు, వస్తువులు తదితర కారణాలు చెప్పి నర్సరీ తరగతులకే రూ.18వేల నుంచి రూ.25వేలు తీసుకుం టున్నారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు డేస్కాలర్/హాస్టల్ కు రూ.56వేల నుంచి రూ.90వేలు తీసుకుంటున్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నా విద్యా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.

**ప్రైవేటు విద్యా రంగం ఫక్తు వ్యాపారం గా మారిపోయింది.**

ప్రైవేట్ విద్యా రంగం ఫక్తు వ్యాపారంగా మారిపోతోంది. గల్లీకో పాఠశాల పెట్టి తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. ఈ–టెక్నో, కాన్సెప్ట్, టాలెంట్, ఎక్సలెన్స్ వంటి తోక పేర్లతో పాఠశాలలు నెలకొల్పుతూ రూ. వేలల్లో ఫీజులు గుంజుతున్నారు. దీనిని నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు తమకే సంబంధం లేదన్నట్టు పట్టించుకోవడం లేదు. ప్రైవేట్ స్కూళ్లకు రికగ్నిషన్ మాత్రం ఇస్తూ ఫీజులు ఎంత వసూలు చేస్తున్నా చర్యలు తీసుకోవడం లేదు. తల్లిదండ్రులకు పిల్లల ఫీజు లు తలకుమించిన భారంగా మారుతున్నాయి. అయినా విద్యా బోధనలో మాత్రం నాణ్యత పాటించడం లేదు. ఇన్ని ఇబ్బందులు ఎదురవు తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చేందుకు తల్లిదండ్రులు వెనకడుగు వేస్తున్నారు. దీన్నే ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు అనుకూలంగా మలుచుకుంటూ ఫీజులను ఏటికేడు రూ.వేలల్లో పెంచుతున్నాయి. సగటు కూలీ సైతం తామెంత కష్టపడైనా పిల్లలను ప్రైవేట్ సూళ్లలో చదివిస్తున్నారు. తాము పడుతున్న విధంగా భవిష్యత్తులో తమ పిల్లలు కష్టపడకూడదని ప్రైవేట్ విద్యకు మొగ్గు చూపుతున్నారు. సర్కారు బడుల్లో అన్నీ ఉచితంగా కల్పిస్తున్నా ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిట్ చేస్తున్నారు. మెట్ పల్లి డివిజన్ మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మెట్ పల్లి మండల




ప్రాంతాల్లో వందకుపైగా ప్రైవేట్/కార్పొరేట్ స్కూళ్లు కొసాగుతున్నాయి. వీటిల్లో దాదాపు 60వేల మంది వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు.

**ఆకర్షణీయ పేర్లతో మోసం**

ఏటేటా ప్రైవేటు విద్యా సంస్థలను పుట్టగొడుగుల్లా తెరుస్తున్నారు. తల్లిదండ్రులను ఆకర్షించేందుకు టెక్నో, డిజిటల్, ఇంటర్నేషన ల్, సెంట్రల్ సిలబస్, ఫౌండేషన్ వంటి పేర్లు తగిలిస్తూ స్కూళ్లు ప్రారంభిస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం డొనేషన్లు లేకుండా అడ్మిషన్లు ఇవ్వాలి. ప్రభుత్వం నిర్ణయించిన మేరకే ఏటా ఫీజులు తీసుకోవాలి. కానీ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు నిబంధనలను అస్సలు పాటించడం లేదు. మెట్ పల్లి డివిజన్ లోనీ మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మెట్ పల్లి,మెట్ పల్లి పట్టణాల్లోని దాదాపు అన్ని ప్రైవేట్ పాఠశాలలు అధిగ ఫీజులు వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడీకి గురిచేస్తున్నాయి.

కొన్ని స్కూళ్లకయితే ప్రభుత్వ గుర్తింపు కూడా లేకుండానే నడిపిస్తున్నారు.. రికగ్నిషన్ లేని పాఠశాలల్లో చదివే పిల్లలు భవిష్యత్తులో చాలా నష్టపోయే ప్రమాదం ఉశీది. కొన్ని చోట్ల 7వ తరగతి వరకే గుర్తింపు ఉన్నా హైస్కూల్ వరుకూ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇలాంటి వాటిల్లో చదివిస్తే విద్యార్థి ప్రైవేట్గా చదివినట్టే గానీ రెగ్యులర్ స్టడీ కిందికి రాదు. వేలల్లో ఫీజు కట్టి ప్రైవేట్ సర్టిఫికెట్ తీసుకోవడం అన్న మాట! కాబట్టి తల్లిదండ్రులు ప్రభుత్వ గుర్తింపు ఉన్న పాఠశాలలోనే పిల్లలను చదివించాలి.

**–అడిగినంత డబ్బులు కట్టినా..**

భారీగా ఫీజులు వసూలు చేసే కాన్వెంట్ స్కూళ్లలో సైతం విద్యార్థులకు కనీస వసతలు కల్పించడం లేదు. బోధనకు అర్హులైన ఉపాధ్యాయులు, బోధన పరికరాలు, ఫర్నిచర్. ఆటస్థలం, గ్రంథాలయం, కంప్యూటర్/సైన్స్ ల్యాబ్లు, శుభ్రమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటివి ఎక్కడా కన్పించవు. ఇక్కడ సైతం ప్రభుత్వ స్కూళ్లలో ఉండే విధంగానే అరకొర వసతులే ఉంటున్నాయి. ఒక్కో సెక్షన్లో 40 నుంచి 50 మంది విద్యార్థులు ఉంటున్నారు. ప్రతీ విద్యార్థిపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధపెట్టే ఆస్కారం లేకుండా పోతోంది. వసతులు కల్పించకున్నా ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లకు అనుమతులిస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులకు ఇబ్బందులకు గురిచేస్తోంది. శబ్దకాలుష్యం తీవ్రంగా ఉండే రోడ్ల పక్కన చిన్నచిన్న అద్దె ఇళ్లలో స్కూళ్లు నడుస్తున్నాయి. టీచర్లకు బీఈడీ/డీఈడీ వంటి శిక్షణ కోర్సు లేకున్నా తక్కువ వేతనంతో పెట్టుకొని బోధన సాగిస్తున్నారు.

**ఏటేటా పెరుగుతున్న భారంలి**

కాన్వెంట్ స్కూళ్లలో చదువుతున్న పిల్లలకయ్యే ఖర్చు ఏటేటా పెరిగి తల్లిదండ్రులకు భారంగా మారుతోంది. గతేడాది కంటే ఈ సారి ఆరు వేల నుంచి రూ.15వేల వరకు ఫీజులు పెంచారు. ట్రాన్స్పోర్టు గతేడాది రూ.8,000 ఉంటే ఈ సారి రూ.11,000కు పెంచుతున్నారు. బూట్లు, దుస్తులు, టైలు రూ.15వందల నుంచి రెండు వేలు అయ్యేవి. ఈ సారి రూ.2,500లకు పెరిగింది. ఇలా ఏటేటా పిల్లల చదువుల ఖర్చు తల్లిదండ్రులకు భారం అవుతోంది.

**టీచర్లు, విద్యార్థులపై ఫీజు వసూలు బాధ్యతలి**

యాజమాన్యాలు తల్లిదండ్రులతో మాట్లాడి అడ్మిషన్లు తీసుకొని ఆ తరువాత ఫీజు వసూలు బాధ్యత టీచర్లపై తద్వారా విద్యార్థులపై నెడుతున్నాయి. 'ఫీజు కట్టాలని మీ డాడీ, మమ్మీలకు చెప్పండి.' అని టీచర్లు తరగతుల్లో విద్యార్థులకు చెప్పి ఫీజు వసూలు చేస్తున్నారు. ఫీజుల వ్యవహారం యాజమాన్యం, తల్లిదండ్రులకు సంబంధించిందని.. ఇందులో టీచర్లు, విద్యార్థుల ప్రమేయం ఏమిటని తల్లిదండ్రులు అంటున్నారు. తరగతి గదుల్లో ఫీజుల ప్రస్తావనతో తోటి విద్యార్థుల మధ్య ఫీజు చెల్లించని వారిని వేలెత్తి చూపడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి:**

సుంకేట విజయ్

బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మెట్ పల్లి



అధిక ఫీజు వసూలు చేసే ప్రైవేట్ స్కూళ్లపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేదు. స్కూళ్లలో పేరెంట్స్ కమిటీ ఆమోదం మేరకు వీజులు పెంచాలి. కానీ యాజమాన్యాలే ఇష్టానుసారం ఫీజులు పెంచుతున్నాయి. ఈ దోపిడీలపై విద్యార్థి సంఘాలు, మీడియా వెలికితీస్తే తప్ప అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు ఆఫీసుల నుంచి బయటకు రావడం లేదు.

## 13వ వార్డులో మృతుని కుటుంబానికి కౌన్సిలర్ ఆరువేల రూపాయల ఆర్థిక సహాయం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 26 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 13వ వార్డులో పిట్టల బుచ్చయ్య అనారోగ్యముతో గురువారం రోజున మరణించడంతో స్థానిక కౌన్సిలర్ బొల్లి శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు బుచ్చయ్య కుటుంబానికి చెందిన కుమారుడు పిట్టల రమేష్ కు అంత్యక్రియల ఖర్చుల కోసం 13వ వార్డు కౌన్సిలర్ బొల్లిశ్రీనివాస్ ఆరు వేల రూపాయలు అందించారు. ఆపద సమయములో ఉన్న కుటుంబానికి ఆదుకున్న సందర్భముగా కుటుంబ సభ్యులు కాలనీవాసులు ఎన్నికల్లో ఇచ్చిన హామీ వరకు ఆదుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ భూములను గుర్తించి కాపాడాలి

### ప్రభుత్వ భూమిలో వెంచర్ ఏర్పాటు చేయడంపై స్థానికుల ఆగ్రహం

### అక్రమంగా ప్రభుత్వ భూమిలో ప్లాట్లు పెట్టి అమ్ముతున్న వారిపై చర్య తీసుకోవాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 26 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఎక్కడ ప్రభుత్వ భూమి ఉన్న అన్యాక్రాంతం అవుతుంది. స్థానిక నేతల, అధికారుల అండతో హుస్నాబాద్ పట్టణంలో ఎక్కడ ప్రభుత్వ భూమి ఖాళీగా ఉన్న అక్రమార్కులు అక్రమించుకొని ప్లాట్లుగా మార్చి అమ్ముకుంటున్నారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలో ఎక్కడెక్కడ ప్రభుత్వంలో ఉన్న ఎక్కడెక్కడ అక్రమణకు గురయ్యాయో అధికారులు గుర్తించి సంబంధిత భూములపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి చెందిన భూములు అయితే అది మున్సిపల్ లేదా రెవెన్యూ శాఖ ఆధీనంలో ఉండాలి గానీ, కొందరి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉండటం పట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆలాంటి భూములపై అనుమతి లేకుండా అక్రమార్కులు వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లు అమ్ముతున్నట్లు కూడా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ వెంచర్‌కు మున్సిపల్ అనుమతులు ఉన్నాయా, ఉన్నట్లయితే మున్సిపల్ నిబంధనల ప్రకారం సరైన విధంగా అనుమతులు ఎలా ఇచ్చారు అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు. అనుమతులు లేకుండా లేఔట్ అభివృద్ధి చేసి ప్లాట్లు విక్రయిస్తుంటే, మున్సిపల్ అధికారులు ఎందుకు ముందస్తుగా నోటీసులు



జారీ చేయలేదనేది ప్రశ్నార్థకంగా మారింది. అనుమతులు ఉన్నాయంటూ ప్రజలను నమ్మించి అడ్వాన్స్‌లు తీసుకుంటున్నట్లు తెలిసిన నేపథ్యంలో సాధారణ ప్రజలు మోసపోకుండా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని, హుస్నాబాద్ ఎక్కడ ప్రభుత్వ భూమి ఖాళీగా ఉన్న అక్రమనకు గురవుతుందని ప్రజలు ప్రజలు ఆరోపిస్తున్నారు. హుస్నాబాద్ పట్టణంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో గుర్తించి వెంటనే సంబంధిత భూములపై పూర్తి స్థాయి విచారణ జరిపి, అక్రమంగా ప్లాట్లు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సాయిసేవలో అన్న ప్రసాద వితరణ.. భక్తి చాటిన పగిడిమర్రి శ్రీనివాస్



చేవెళ్ల,మార్చి 26 (విజన్ ఆంధ్ర): సాయిబాబా ఆశీస్సులతో భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో ఆనందంగా ఉందని పగిడిమర్రి శ్రీనివాస్ అన్నారు. చేవెళ్లలోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీలోని షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పగిడిమర్రి శ్రీనివాస్ ఆలయ చైర్మన్ అర్థ శేఖర్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేశారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు అమిత్ పాండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... బాబా సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. భక్తులకు సేవ చేయడం ద్వారా ఆధ్యాత్మిక తృప్తి కలుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ చైర్మన్ అర్థ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఆలయంలో సేవా కార్యక్రమాలు భక్తులకు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అన్న ప్రసాద వితరణలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శైలేష్, సిబ్బంది వడ్డే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

### మేడిపల్లిలో ఆధ్యాత్మిక శోభ

మెట్ పల్లి మార్చి 26 (విజన్ ఆంధ్ర): శుక్రవారం జరగనున్న శ్రీరామ నవమి వేడుకలకు మెట్ పల్లి మండలం లోని మేడిపల్లి గ్రామం సర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం గ్రామంలోని ఉత్సవ విగ్రహాలను అత్యంత వైభవంగా, మంగళవాయిద్యాల నడుమ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఊరేగింపుగా తరలించారు.
భక్తులు జై శ్రీరామ్ నినాదాలతో గ్రామ పురవీధుల గుండా సాగిన ఈ ఊరేగింపులో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలు మంగళ హారతులతో స్వామివారికి స్వాగతం పలకగా, ఆంజనేయ స్వామి మాల వేసుకున్న భక్తులు సందడి చేశారు. "జై శ్రీరామ్" అనే నినాదాలతో మేడిపల్లి వీధులన్నీ మారుమోగిపోయాయి. గ్రామం నుండి ఆలయం వరకు సాగిన ఈ శోభాయాత్ర ఆద్యంతం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. రామలింగేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న ఉత్సవ విగ్రహాలకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరగనుంది. ఈ జాతర కోసం ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, అన్నప్రసాదం, నీడ వంటి సౌకర్యాలను



కల్పించారు.
"ప్రతి ఏటా నిర్వహించే ఈ జాతర గ్రామానికి ఒక పెద్ద పండుగ. స్వామివారిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లడంతో ఉత్సవ సంబరాలు అధికారికంగా మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## లక్ష్యం లక్ష -- వినూత్న రీతిలో వాసవి క్లబ్ సేవలు

### అంతర్జాతీయ స్థాయిలో సేవా కార్యక్రమాల విస్తరణకు కట్టుబాటు

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 26 మార్చి 2026: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రత్యేక పాత్ర పోషిస్తూ ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోందని ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గార్లపాటి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ సర్వీసెస్ సెక్రటరీ జూలూరు రమేష్ బాబు పేర్కొన్నారు.
బుధవారం కల్వకుర్తి పట్టణంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి10ఏ గవర్నర్ కల్మిచర్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ క్యాబినెట్–1, ఓబీటీఎస్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి వచ్చిన క్లబ్ బాధ్యులు ఇప్పటివరకు చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం శిక్షణ కార్యక్రమం కూడా నిర్వహించారు.
ఈ సందర్భంగా గార్లపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ, 11 క్లబ్‌లతో ప్రారంభమైన వాసవి క్లబ్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 3 వేల క్లబ్‌లు, లక్షమంది సభ్యులతో విస్తరించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరో లక్ష మంది సభ్యులను చేరుస్తామని, అంతర్జాతీయ అధ్యక్షుడు



సిద్ధ సూర్యప్రకాశ్ రావు ప్రణాళికలను అమలు చేస్తున్నారని చెప్పారు.
పేద ఆర్యవైశ్యుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు, వ్యాపారులకు ఆర్థిక సహాయం, మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, విద్యా సహాయం వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి క్లబ్ కొత్త సభ్యులను చేర్చుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.
జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వాసవి క్లబ్ భవనాల నిర్మాణం జరుగుతుందని, తిరుపతిలో 80 గదులతో కొత్త భవనం నిర్మాణానికి ప్రణాళిక సిద్ధమైందని తెలిపారు. ఇప్పటికే 40 గదులకు దాతలు ముందుకు వచ్చారని చెప్పారు. ప్రతి క్లబ్ ఇంటర్నేషనల్ మార్గదర్శకాల ప్రకారం సేవా కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు.
ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ వి10ఏ పరిధిలో చేసిన సేవలకు గవర్నర్ రమేష్‌ను అభినందించి సత్కరించారు. క్లబ్ అభ్యున్నతికి ప్రతి సభ్యుడు బాధ్యతగా పనిచేయాలని నాయకులు కోరారు.
ఈ కార్యక్రమంలో గుద్దేటి శివప్రసాద్, విట్యాల రామేశ్వర్, కల్వ హరికృష్ణ, సెక్రటరీ చంద్రశేఖర్, వైస్ గవర్నర్ ప్రవీణ్, శ్రీనివాస్, రీజియన్ చైర్మన్లు, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్లు, డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జీలు, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోంద్రేట్ లో ఘనంగా ప్రారంభమైన అఖండ హరినామ సప్తహం



తానూర్, మార్చి 26(విజన్ ఆంధ్ర): మండలంలోని బొంద్రట్ గ్రామ హనుమాన్ ఆలయంలో అఖండ హరినామ సప్తహం వేడుకలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి, ఆలయ కళశారోహణ సందర్భంగా ఈ ఉత్సవాలను ఏడు రోజుల పాటు నిర్వహించనున్నారు, ప్రతిరోజూ జ్ఞానేశ్వరి పారాయణం, భజన కీర్తనలు, రాత్రివేళ అఖండ హరినామ సప్తహం కీర్తనలను ఉంటుంది,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్ పటేల్ షిందే, రాందాస్ గురుజీ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# చికోడు గ్రామంలో ఘనంగా గృహప్రవేశం కార్యక్రమం



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చికోడు గ్రామంలో భూస మల్లేష్ నూతన గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తోట ఆగయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, చికోడు గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.గృహప్రవేశం సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన అతిథులు, మల్లేష్ కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మొలంగూర్ లో గుప్త నిధుల తవ్వకాలు...

## రెండు వాహనాల్లో వచ్చిన వ్యక్తులు...
## ఎస్సై శేఖర్ రెడ్డి కి సమాచారం ఇచ్చిన నామమాత్రంగా తనిఖీలు...
## గ్రామ ప్రజల ఆవేదన...



విజన్ ఆంధ్ర( శంకరపట్నం మార్చ్ 26) మొలంగూరు గ్రామంలో గుప్త నధుల తవ్వకాలు రెండు వాహనాల్లో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి గుప్త నిధుల తవ్వకాలు చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ ఖిల్లా సమీపంలోని దూద్ బావి సమీపంలో ఖిల్లా పరిసరాల ప్రాంతాల్లో ఓ ముఠాగా ఏర్పడి గత కొన్ని ఏళ్ల నుండి గుప్త నిధుల కోసం రెక్కిలు నిర్వహించి తవ్వకాలు చేపట్టడం జరుగుతుందని, మొలంగూర్ గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం రెండు వాహనాల్లో గుర్తుతెలియని, వ్యక్తులు ఖిల్లా సమీపంలోని ఓ నివాస గృహానికి వచ్చి అక్కడ మాట మంతి మంచి చెడు చేసుకొని, అర్ధరాత్రి తవ్వకాలు చేపట్టినట్లు, గ్రామ ప్రజలకు, నివాస గృహాల ప్రజలు, గ్రామ సర్పంచ్ కు సమాచారం అందజేయగా గ్రామ సర్పంచ్ పూదరి రాజు స్పందించి, కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డికి సమాచారం అందించగా, నామమాత్రంగా గ్రామంలో వాహనంలో వచ్చి తనిఖీ చేసి వ్యక్తి వెళ్లినట్లు ఆరోపిస్తున్నారు. బుధవారము తెల్లవారుజామున ఖిల్లా ముఖద్వారం వద్ద కొంత దూరంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లు ఆనవాళ్లు కనబడడంతో గ్రామంలో కొంతమంది యువకుల అండదండలతో, గుర్తుతెలియని వ్యక్తులు రెండు వాహనాల్లో సుమారు 20 మందికి పైన, వచ్చి గుప్త నిధుల తవ్వకాలు చేపట్టినట్లు, గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇట్టి విషయమై కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డిని వివరణ కోసం కేశవపట్నం పోలీస్ స్టేషన్ కు వెళ్లగా, కేశవపట్నం హెడ్ కానిస్టేబుల్ కే శ్రీనివాస్ ఎస్సై కమిషనర్ మీటింగ్ కు వెళ్లినట్లు చెప్పడంతో టెలిఫోన్ ద్వారా సంప్రదించడం ఎస్ఐ శేఖర్ రెడ్డి స్పందించలేదు. ఏది ఏమైనాప్పటికీ మొలంగూర్ గ్రామంలో గుప్త నిధుల కోసం ముఠా గా ఏర్పడి, ఇతర గ్రామాలకు చెందిన కొంతమందిని తీసుకువచ్చి, గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపడుతున్న ముఠాను గుర్తించి చట్టపరంగా న్యాయపరంగా చర్యలు తీసుకొని గ్రామంలో భయభ్రాంతులను తొలగించాలని, గ్రామ ప్రజలు కోరుచున్నారు. అలాగే దూద్ బావి సమీపంలో ఓ వ్యక్తి భూత వైద్యం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు, పోలీసులు స్పందించి గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పేరు ప్రఖ్యాతులుగాంచిన మల్లంగు షావలి దర్గా, బూత్ బావి, కిల్లా పరిసరాలలోని ఆంజనేయ స్వామి దేవాలయం పరిసరాల్లో జరుగుతున్న తవ్వకాలపై, భూత వైద్యం చేస్తున్న వ్యక్తి ఆగడాలను అరికట్టకపోతే ప్రజలందరం ఏకమై ఆందోళన చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.

# మహిళా సాధికారతకు నిదర్శనం

## కొండ జయమ్మకు 'శివంగి ఉమెన్ పవర్' పురస్కారం

పెన్‌పహాడ్, మార్చి 25 (విజన్ ఆంధ్ర): మహిళా శక్తికి మరియు పట్టుదలకు నిదర్శనంగా మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన కొండ జయమ్మ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'పీపుల్ మీడియా పాయింట్' ఆధ్వర్యంలో నిర్వహించిన "మహిళకు వందనం" కార్యక్రమంలో ఆమెకు "శివంగి ఉమెన్ పవర్ ఆత్మీయ పురస్కారం–2026" ప్రదానం చేశారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఆమె కనబరిచిన అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ.. తన ఎదుగుదలకు మహదేవ్ ఇన్ఫ్రా డెవలపర్స్ ఎండీ పర్వతం అశోక్ అందించిన ప్రోత్సాహం మరువలేనిదని కొనియాడారు. ఒక సామాన్య మహిళగా ఉన్న తనను గుర్తించి, సరైన మార్గదర్శకత్వం చేస్తూ ఈ స్థాయికి చేర్చిన అశోక్ కి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


మహదేవ్ ఇన్ఫ్రా ఎండీ పర్వతం అశోక్ స్పందిస్తూ.. జయమ్మ కనబరిచిన పట్టుదల ఇతర మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయకమని అభినందించారు. ఈ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొని జయమ్మను ఘనంగా సత్కరించారు. రిటైర్డ్ సర్వేయర్ కొండా నర్సయ్య ధర్మపత్ని అయిన జయమ్మ ఈ పురస్కారం అందుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అనుమతులతో కట్టిన ఇళ్లకే నోటీసులా?

**బాచుపల్లిలో ప్రజల ఆగ్రహం**

**సీలింగ్ భూముల వివాదం మళ్లీ ముదురుతోంది -- నివాసితుల్లో భయం**

బాచుపల్లి, మార్చి 26 (విజన్ ఆంధ్ర): బాచుపల్లి ప్రగతి నగర్ పరిధిలో సీలింగ్ భూముల పేరిట కలెక్టర్ కార్యాలయం జారీ చేసిన నోటీసులు స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తున్నాయి. అన్ని విధాల అధికారిక అనుమతులతో నిర్మించబడిన అపార్ట్మెంట్లు, ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి అకస్మాత్తుగా నోటీసులు అందడంతో నివాసితులు భయాందోళనలకు గురవుతున్నారు. సర్వే నంబర్లు 15, 41, 83, 132, 133, 135, 136, 336, 337 మరియు 511లకు సంబంధించిన భూములను సీలింగ్ భూములుగా పేర్కొంటూ అధికారులు చర్యలు ప్రారంభించగా, 1975 భూ సీలింగ్ చట్టం ప్రకారం సుమారు 116 ఎకరాలు ఈ కేటగిరీలో ఉన్నట్లు రికార్డుల్లో ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు వాటిని స్వాధీనం చేసుకోకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే గ్రామపంచాయతీ, మున్సిపల్ మరియు హెచ్ఎండీఏ అనుమతులతో నిర్మితమైన భవనాలకు కూడా





నోటీసులు జారీ కావడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. పైగా సంబంధం లేని సర్వే నంబర్లలో ఉన్న అపార్ట్మెంట్లకు సైతం నోటీసులు అందడం గందరగోళానికి దారి తీస్తోందని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ భూములు నిజంగా సీలింగ్ పరిధిలోకి వస్తాయా లేదా అనే అంశంపై స్పష్టత లేకపోవడం మరింత ఆందోళనకు కారణమవుతోంది. ఇదిలా ఉండగా, హైకోర్టులో అర్జున్ రావు దాఖలు చేసిన రిట్ పిటిషన్ (డబ్ల్యుపి 7833/2025, సిసి 3116/2025)లో సర్వే నంబర్ 83/ఏకు చెందిన 5.25 ఎకరాల భూమిని కలెక్టర్ అక్రమంగా ప్రైవేటు వ్యక్తులకు కేటాయించారనే ఆరోపణలు ఈ వివాదానికి కేంద్రబిందువుగా మారాయి. కోర్టు ఉత్తర్వుల అమలులో నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయం జారీ చేసిన నోటీసు నం. డి1/2562/2024ను తక్షణమే ఉపసంహరించుకోవాలని స్థానిక నాయకుడు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. చట్టబద్ధ అనుమతులతో నిర్మించిన ఇళ్లకు నోటీసులు ఇవ్వడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై బాచుపల్లి డిప్యూటీ ఎమ్మార్వో, ఆర్డీవోలకు కాలనీవాసులు వినతిపత్రం సమర్పించి వెంటనే న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో భారీ స్థాయిలో ప్రజా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, ప్రసాద్, అరుణ్ రావు, కవిత రెడ్డి, హనుమయ్య, రంగనాయకులు, శ్రీనివాస్, రాము, రాహుల్, అఖిల్, రవీంద్ర, శ్రీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై వదిలేసిన వాహనాలకు చెక్

**- గాజులరామారం సర్కిల్‌లో ప్రత్యేక చర్యలు**

**ట్రాఫిక్‌కు అడ్డంకుల తొలగింపు**

**- పరిశుభ్రతకు ప్రాధాన్యం**



గాజులరామారం, మార్చి 26 (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో 21వ రోజు సందర్భంగా గాజులరామారం సర్కిల్--57 పరిధిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉషా ముల్లపూడి ఆసుపత్రి రోడ్, మెట్కానిగూడెం, ఆదర్శనగర్ ప్రాంతాల్లో రోడ్ల పక్కన, ప్రజా ప్రదేశాల్లో నిర్లక్ష్యంగా వదిలివేయబడిన వాహనాలను అధికారులు గుర్తించి తొలగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాతవి, వినియోగంలో లేని వాహనాలు రహదారులపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్నాయని గుర్తించిన అధికారులు, వాటిని తొలగించి రాకపోకలకు సౌలభ్యం కల్పించారు. దీంతో పాటు పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరచడంపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలు తమ వాహనాలను ప్రజా ప్రదేశాల్లో నిర్లక్ష్యంగా విడిచిపెట్టకుండా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. పట్టణాన్ని శుభ్రంగా, అందంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని గాజులరామారం సర్కిల్ డెప్యూటీ కమిషనర్ పర్యవేక్షణలో నిర్వహించగా, సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపట్టారు. అధికారులు చేపట్టిన ఈ చర్యలపై స్థానికులు సానుకూలంగా స్పందించారు.

## ఎల్ఓసి కాపీలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ మార్చి 26(విజన్ ఆంధ్ర) : హైదరాబాదు: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామానికి చెందిన జానకి ఆపరేషన్ కొరకు 5,00,000/– రూపాయల ఎల్ఓసి కాఫీని, అయిజ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గాయత్రి ఆపరేషన్ కొరకు రూ. 5,00,000/– రూపాయల ఎల్ఓసి కాఫీని వారివారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం...

**- ఈనెల 28న జిల్లాలోని అన్ని కోర్టులలో లోక్ అదాలత్**



శాలిగౌరారం,మార్చి 26 (విజన్ ఆంధ్ర ): చిన్నచిన్న కేసులతో సమయాన్ని, డబ్బును వృధా చేసుకోవద్దని శాలిగౌరారం ఎస్సై డి సైదులు తెలిపారు. ఈనెల 28న జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించే లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగించుకొని రాజీ పడడం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కొట్టుకుంటే ఒక్కరే గెలుస్తారని రాజీ పడితే ఇద్దరు గెలిచినట్టేనని తెలిపారు

# చక్రియల్ క్రీస్తు శిలువ ఏర్పాటు వివాదం

**-బీసీలు-దళిత క్రిస్టియన్ల మధ్య గొడవ.**

**- ముందస్తు అనుమతి కోరిన క్రైస్తవులు.**

**- నేర్లక్ష్యం చేసిన గ్రామ సర్పంచ్.**

**- పట్టించుకోని పంచాయతీ సెక్రటరీ**




చౌటకూర్ మార్చి 20( విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండలం చక్రియాల్ గ్రామంలో క్రీస్తు శిలువ ఏర్పాటు విషయంపై బీసీలు, దళిత క్రిస్తియన్ల మధ్య పరస్పర వివాదం గురువారం స్థానికంగా ఉదయం గ్రామం లో ఉద్రిక్తత నెలకొంది . గ్రామ ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ భూమిలో ఇటీవల మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి సర్పచ్ గా వున్నపుడు గ్రామ ప్రజలకు ఇరువురి సమక్షంలో హిందూవుల ఆరాధ్య దైవంగా కొలిచే, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉండగా పక్క పక్కనే ఉన్నటువంటి పురాతన చెక్క తో వున్నా క్రిస్తు సిలువ సిద్ధిలావస్థకు చేరగా నూతన శిల్పం ఏర్పాటు చిస్తుండగా ముందుగా సర్పంచ్ పంచాయతీ అధికారులకు సమాచారం వున్నప్పటికి నేర్లక్ష్యం చేయగా అనుమతి ఇవ్వకపోవడం వలన శివాజీ యువకులు క్రిస్టియన్ యువకులు అనుమతి ఇవ్వకపోగా ఇరు వర్గాల మధ్య వాగ్వాదం వివాదాస్పదంగా మారి ఉద్రిక్తతకు దారి తీసింది. దీనికి సంబంధించి దళిత క్రిస్తియన్లు ఇప్పటికే శిథిలావస్థలో ఉన్న క్రీస్తు శిలువను తొలగించి అక్కడే కొత్త శిలువ ఏర్పాటు చేయాలని ప్రయత్నించగా బీసీలు దాన్ని అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్య వాగ్వాదం వివాదాస్పదంగా మారి గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

గ్రామంలో ఇప్పటికే చర్చిలు ఉన్నాయి కాబట్టి, ఇక్కడే మళ్లీ క్రీస్తు శిలువ ఏర్పాటు చేయడం సరైనది కాదని బీసీలు అడ్డుకునే ప్రయత్నం చేయాగ. దళిత క్రిస్తియన్లు ఆరాధ్య దైవమైన నూతన సిలువ స్థలాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తుండగా. ఈ మత వివాదం గ్రామ ప్రజల మధ్య గొడవకు దారి తీసింది. సమాచారం తెలుసుకున్న వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మత విద్వేషాలకు పాల్పడవద్దని, చట్టాన్ని పాటించాలని హెచ్చరించారు.

అయినప్పటికీ వివాదం సద్దుమనుగా లేకపోవడంతో సంగారెడ్డి డీఎస్పి ప్రత్యేక బృందంతో స్థలానికి చేరుకుని ఇరువర్గాలతో సంప్రదింపులు జరిపి. ఘటన స్థలం వద్ద భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇకనుండి ముందస్తు సమాచారం తప్పని సారి అని తెలిపారు. ఈ కార్యక్రమం పుల్కల్ ఎస్ ఐ విశ్వజాన్, తహసీల్దార్ కిష్టయ్య, ఆర్ ఐ ప్రవీణ్, సర్పంచ్ చిన్న రొయ్యలపాటి అనసూజా రాజేశ్వర్,సంగారెడ్డి నుండి పోలీస్ బృందం పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్



పెద్ద శంకరంపేట్: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమగ్ర వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించారు.. ఈ సందర్భంగా ఆయన వైద్య సేవల నిర్వహణను పరిశీలించి ప్రజలకు అందుతున్న చికిత్సలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.. శిబిరంలో గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్, ఆప్తమాలజిస్ట్ సేవలు అందిస్తూ మహిళలు చిన్నపిల్లలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.. ఆశా వర్కర్ల ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వైద్యుల వద్దకు తీసుకురావాలని సూచించారు.. పోషకాహారం లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి ఆరోగ్యక పరిస్థితిని పెరుగుపరచాలని పేర్కొన్నారు ..క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి అవసరమైన రోగులను ఉన్నత వైద్య సేవల కోసం ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు..ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట్ పీహెచ్సీని ఎమ్మెల్యే సంజీవరెడ్డి చొరవతో సిఎస్సి గా అప్గ్రేడ్ చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని దీనికి తెలంగాణ వైద్య పరిషత్ సహకరిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగం రేణుక, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నవ్య, డాక్టర్ షర్ఫుద్దీన్, హెచ్ఈఓ యాదయ్య, సూపర్వైజర్ రమణంబాయి, హెల్త్ అసిస్టెంట్ సాయిలు, డాక్టర్లు సునీల్, కవిత, వసంత ఇతర స్పెషలిస్టు వైద్యులు పాల్గొన్నారు.

## రూ.560 కోట్లతో తెలంగాణ ప్రభుత్వం భద్రాధి అభివృద్ధి

నేలకొండపల్లి, మార్చి 26 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం భద్రాచలం దేవాలయం ను రూ. 560 కోట్ల తో అభివృద్ధి చేస్తుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలం లోని కోరట్లగూడెం లో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...గత ప్రభుత్వం శ్రీరాముని ని పూర్తిగా విస్మరించారని అన్నారు. సీఎం రేవంత్రెడ్డి, జిల్లా మంత్రుల ప్రత్యేక దృష్టి తో రూ. 560 కోట్ల తో దశల వారీగా అభివృద్ధి చేస్తుందని అన్నారు. గత పదేళ్ల లో బీఆర్ఎస్ చేయలేని అభివృద్ధిని రెండున్నర ఏళ్లలో చేస్తుంటే జీర్ణించుకోలేక ఆవాకులు, చీవాకులు పేలుతున్నారని అన్నారు. ఒక్క ఇంటిని, ఒక్క తెల్లరేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ నాయకులను ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. లక్షల కార్డులను మంజూరు చేసి ప్రతీ ఒక్కరికి సన్నబియ్యం ను అందిస్తున్న ఘనత కాంగ్రెస్కు దక్కుతుందన్నారు. తెల్లరేషన్కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఏదైనా రిస్క్ జరిగితే రూ. 5 లక్షలు ప్రభుత్వం బీమా ఇస్తుందని అన్నారు. రాబోయే రోజులలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలకు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాట్లాడారు...కాంగ్రెస్ ఏ ఒక్కరి చేతిలో బందీగా లేదన్నారు. కష్టపడ్డ ప్రతీ ఒక్కరిని ప్రభుత్వం గుర్తింపు ఇస్తుందన్నారు. సంఘటన, సృజన్ అభియాన్ లో భాగంగా పార్టీకి కట్టుబడి ఉన్న వారికి పదవులు ఇస్తున్నామని అన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు బూత్, మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ లో పార్టీ నిర్మాణం పై శిక్షణా తరగతులు జరపనున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా నాయకులు దుర్గా ప్రసాద్, కొడాలి గోవిందరావు, వెంకన్న, భద్రయ్య, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, రేగూరి వాసవి, నంబూరి రామారావు, కొత్తపల్లి సుబ్బయ్య, కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, మార్తి కోటి, నల్లాని మల్లిఖార్జునరావు, వివిధ పంచాయతీల సర్పంచ్ లు బోయిన వేణు, కట్టెకోల నాగార్జున, దుడ్డెల పవన్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# పాల రైతుల సమస్యలపై అసెంబ్లీలో స్వరం

## ఎంఎల్ఏ కసిరెడ్డి నారాయణరెడ్డికి పాడి రైతుల కృతజ్ఞతలు



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 26 మార్చి 2026: విజయ డైరీకి పాలు సరఫరా చేస్తున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి పాడి రైతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పాల బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ప్రతి 15 రోజులకు ఒకసారి క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అసెంబ్లీలో డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి వంటి నాయకులు ఉండటం తమకు బలమని పాడి రైతులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తమ సమస్యల పరిష్కారానికి ఆయన మద్దతు కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి

విజన్ ఆంధ్ర మార్చ్ 26 సిర్గాపూర్ : సిర్గాపూర్ మండలం వాసర్ మరియు చందర్ తండా గ్రామ సర్పంచ్ లు హన్మంత్ రావు పాటిల్ రుక్మిణి ఫూల్ సింగ్ ఆహ్వానం మేరకు సీసీ రోడ్డుల పనులు ప్రారంభ కార్యక్రమాలకు హాజరై నాణ్యతతో కూడిన సిసిని వేయాలని గ్రామ మరియు తండా అభివృద్ధికి తోడ్పడాలని సూచించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి. వారితో సర్పంచ్ లు హన్మంత్ రావు,రుక్మిణి ఫుల్ సింగ్,ఉపసర్పంచ్ విఠల్ రెడ్డి,అంతు పటేల్ ,విట్టల్ రావు పాటిల్ మాజీ సర్పంచ్,బాణపురం రాజు,మహేష్ చౌహన్ కౌన్సిలర్లు,వెంకట్ నాయక్, విఠల్. మారుతీ,పుడ్లిక్,రాంసింగ్ మాజీ సర్పంచ్,ప్రకాష్ పటేల్,వెంకట్ రెడ్డి,జగదీష్,జైవంత్,శంకర్ మాజీ సర్పంచ్,ఎసప్ప పి ఏ సి ఎస్ డైరెక్టర్,మాణిక్,దివాకర్ రెడ్డి,బాబు ,కాంగ్రెస్ పార్టీ తండా గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెర్లుమద్ది గ్రామంలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యలను గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ తక్షణమే పరిష్కరించారు.గ్రామంలోని కొన్ని కాలనీలలో డ్రైనేజీ నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న నేపథ్యంలో సమస్యను గమనించిన సర్పంచ్ బైతి దుర్గమ్మ మరియు గ్రామ పాలకవర్గం వెంటనే స్పందించారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో తక్షణ చర్యలు తీసుకుని 6 సిమెంట్ పైపులను ఏర్పాటు చేయించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గౌడ్స్ వార్డ్‌లో నాగుల శ్రీనివాస్ ఇంటి వద్ద, పరమాత్మ ఇంటి వద్ద, అలాగే వడ్ల వార్డ్‌లో వడ్ల వేణుగోపాల్ ఇంటి సమీపంలో డ్రైనేజీ సమస్యలను పూర్తిగా పరిష్కరించారు.ఈ చర్యలతో గ్రామంలో పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఉపశమనంలభించింది.గ్రామాభివృద్ధి పట్ల సర్పంచ్ చొరవ చూపడం అభినందనీయమని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.డ్రైనేజీ



సమస్యను అతి తక్కువ సమయంలో పరిష్కరించిన సర్పంచ్ బైతి దుర్గమ్మ మరియు పాలకవర్గ సభ్యులను గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇలాంటి చర్యలు కొనసాగాలని కోరారు.

# దేవుని ఎర్రవల్లి వార్డులో శుభ్రత పనులు చేపట్టిన కౌన్సిలర్ కరికే మీనాక్షి

చేవెళ్ల,మార్చి 26 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి 3వ వార్డులో గురువారం స్వచ్ఛత కార్యక్రమాన్ని కౌన్సిలర్ కరికె మీనాక్షి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వార్డుల్లోని ప్రధాన వీధులు, కాలనీలు, డ్రైనేజీలు శుభ్రపరిచే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్దిష్ట ప్రదేశాల్లో వేయాలని ప్రజలకు సూచించారు. పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగుపడుతుందని, వ్యాధులు దరిచేరవని తెలిపారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, యువకులు, మహిళలు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# అర్ధరాత్రి అరెస్టులపై ఆగ్రహం

## - ప్రజా సమస్యలు అడిగితే ఇదే సమాధానమా?

## - సిపిఎం తీవ్ర విమర్శలు

కుత్బుల్లాపూర్, మార్చి 26 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని సిపిఎం నాయకులు మండిపడ్డారు. రెండు పడకగదుల కాలనీల వాణిజ్య సముదాయాలను వేలం ద్వారా విక్రయించే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్టే చేసి, అర్ధరాత్రి సమయంలో సిపిఎం జిల్లా నాయకులు ఐలాపురం రాజశేఖర్, కీలుకాని లక్ష్మణ్‌లను జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామ్య చర్యగా అభివర్ణించారు. ఈ ఘటనను సిపిఎం మండల నాయకులు పసుల అంజయ్య తీవ్రంగా ఖండించారు. గత పది రోజులుగా రెండు పడకగదుల కాలనీవాసుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పటి కీ, ఎలాంటి స్పందన రాకపోవడంతో 'చలో ఇందిరా పార్క్' ధర్నాకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం ముందుగా ధర్నాకు అనుమతి మంజూరు చేసి, అనంతరం అర్ధరాత్రి సమయంలో నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రానున్న కాలంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా వెంటనే అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని, రెండు పడకగదుల కాలనీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సొంత నియోజకవర్గాలకే మంత్రుల ప్రాధాన్యత

## - ఏజెన్సీ నియోజకవర్గాల నిర్లక్ష్యం

## - సీతారామ ప్రాజెక్టు నిధుల లేమికి ముగ్గురు మంత్రులదే భాధ్యత

## - సంక్షేమ పథకాలకేటాయింపులు పెంచాలి

కారేపల్లి,మార్చి 26(విజన్ ఆంధ్ర) :జిల్లాలోని ముగ్గురు మంత్రులు తమ సొంత నియోజకవర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గిరిజన నియోజకవర్గాలకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ విమర్శించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల భూమి కి సాగు నీరు అందించే సీతారామ ప్రాజెక్టు పూర్తిచేయాలి అందుకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కారేపల్లి క్రాస్ రోడ్లో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు.వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన సదస్సు లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా ముగ్గురు మంత్రులు తమ సొంత నియోజకవర్గ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తు గిరిజన నియోజకవర్గాలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.గిరిజన నియోజకవర్గాలకు సాగు నీరు అందించేందుకు వైరా,ఇల్లందు శాసన సభ్యులు గళం విప్పాలి అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం 2026–27 ఆర్థిక సంవత్సరం కు శాసనసభ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఉ మ్మడి ఖమ్మం జిల్లా లో ఏడు లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందించే సామర్థ్యం ఉన్న సీతారామ ప్రాజెక్టు మిగిలిన పనుల కు 9000 కోట్ల రూపాయలు అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో



336 కోట్ల రూపాయలు నిధులు కేటాయింపులు చేయుడం పై ముగ్గురు మంత్రులు భాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.

కారేపల్లి, కామేపల్లి రెండు మండలాల్లో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి సాగు నీటి వనరులు కల్పించలేదు అన్నారు.బుగ్గ వాగు మీద విశ్వనాథపల్లి వద్ద రాజ్య సభ మాజీ సభ్యులు యల్లమంచిలి రాధాకృష్ణ మూర్తి నిధులు నుంచి ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ పనిచేయక పోయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని అన్నారు.సీతారామ ప్రాజెక్టు పూర్తి అయిన ప్రధాన కాలువలు ఆధారంగా కామేపల్లి, కారేపల్లి మండలాల్లో భూములకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు విద్యా,వైద్య రంగాలకు నిధులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండె బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆక్స్ఫర్డ్, క్రేంబిడ్జి స్థాయిలో తెలంగాణ విద్యార్థులకు విద్యా అందించాలంటే ప్రభుత్వ విద్యా సంస్థలు అన్నింటిలో అత్యంత నాణ్యమైన వసతులు,సౌకర్యాలు కల్పించడం తోపాటు విద్యా లో ఉన్న అంతరాలను రూపు మాపాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ భీమా పథకం కుటుంబ సభ్యులు అందరికీ వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు.ఇండ్ల స్థలాలు లేని పేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అందుకు అవసరమైన నిధులు బడ్జెట్ లో కేటాయించాలని కోరారు.లోపభూయిష్టంగా ఉన్న విద్యా విధానం మూలంగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విద్యా విధానాన్ని అన్ని స్థాయిల్లో సంస్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం, సిఐటియు జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, బాదావత్ శ్రీనివాసరావు,రైతు సంఘం మండల అధ్యక్షులు ముళ్ళ ఏకాంబరం,పానిన్ని నాగేశ్వరరావు,కేసాగని ఉ పేందర్,ఏడుకొండలు ,రాంబాబు,విశ్వనాథ పల్లి ఉపసర్పంచ్ ధన్నం, సైదులు నిర్వాసితుల సంఘం నాయకులు షరీఫ్, సంగెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# డబ్బుల వసూళ్లకు క్రిమినల్ ప్లాన్...

**- ఐదుగురు గ్యాంగ్ అరెస్ట్**

**- స్క్రాప్ డీల్ ముసుగులో బొలెరో ఎత్తుకెళ్లిన నిందితులు**

**- రెండు రోజుల్లో కేసు ఛేదన**

దుండిగల్, మార్చి 23 (విజన్ ఆంధ్ర): బాకీ డబ్బులు వసూలు చేసేందుకు పన్నిన క్రిమినల్ పన్నాగాన్ని దుండిగల్ పోలీసులు చాకచక్యంగా భగ్నం చేశారు. స్క్రాప్ వ్యాపారం పేరుతో మోసం చేసి వాహనం దొంగిలించిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, దొంగిలించబడిన బొలెరో వాహనం మరియు నేరానికి ఉపయోగించిన స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు మహేష్‌ను లక్ష్యంగా చేసుకున్న నిందితులు స్క్రాప్ మెటీరియల్ కొనుగోలు చేస్తామని చెప్పి నమ్మబలికారు. అనంతరం ఓ ఆర్ ఆర్ మల్లంపేట సమీపంలోని ఓ నిర్జన ప్రాంతానికి తీసుకెళ్లి, అతని దృష్టిని మరల్చి బొలెరో వాహనాన్ని ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన వెంటనే పోలీసులు రంగంలోకి దిగి, సిసిఎస్ కుత్బుల్లాపూర్ బృందం, దుండిగల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ టీమ్ కలిసి సాంకేతిక ఆధారాలు, మానవీయ సమాచారంతో కేవలం రెండు రోజుల్లోనే కేసును ఛేదించారు. నిందితులు నరసింహ (ఏ1), కార్తిక్ (ఏ2), విఘ్నేష్ (ఏ3), సాయి (ఏ4), పాశ్వాన్ (ఏ5)లను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, మహేష్ నరసింహకు సుమారు రెండు లక్షల రూపాయలు బాకీగా ఉండి, కొంతకాలంగా చెల్లించకుండా తప్పించుకుంటున్నాడు. దీంతో డబ్బు వసూలు చేయాలనే ఉద్దేశంతో నరసింహ ఈ పన్నాగం పన్నాడు. కార్తిక్‌కు రూ. 15,000 ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకుని, మిగతా ముగ్గురిని కూడా ఈ నేరంలో భాగస్వామ్యం చేశాడు. పోలీసుల వేగవంతమైన చర్యలతో నిందితులు అరెస్ట్ కావడంతో పాటు దొంగిలించబడిన వాహనం సురక్షితంగా తిరిగి స్వాధీనం చేయబడింది. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## తైబజార్ బహిరంగ వేలం పాట..

కుకునూరుపల్లి, మార్చి 26, విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో 28వ తేదీన తైబజార్ బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి స్వప్న తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ ఫంక్షన్ హాల్ ను కూడా వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు పది వేల రూపాయలను గ్రామ పంచాయతీ నందు డిపాజిట్ చేయాలనీ కోరారు. టెండర్ దక్కించుకున్నవారు వెంటనే సగం నగదు డిపాజిట్ చేయవల్సిన ఉంటుందన్నారు. టెండర్ దక్కిన వారు వారి పేరుతో ఉన్న తొమ్మిది ఖాళీ చెక్కులను అందించాలన్నారు. పంచాయతి నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. మండల పంచాయతీ అధికారి, గ్రామ సర్పంచ్, పాలక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగుంతదని ఆమె తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వేలం పాటలో పాల్గొని, గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి స్వప్న కోరారు.

## సేవాస్ఫూర్తిని చాటిన ఎన్.ఎస్.ఎస్ శిబిరం



చేవెళ్ల,మార్చి 26 (విజన్ ఆంధ్ర): యువతే దేశ దీప్తి.. క్రమశిక్షణ, సద్గుణాలే విజయానికి మార్గం అని దయానంద ఆర్య పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో చేవెళ్ల మండల పరిధి కమ్మేట గ్రామంలో గురువారం నిర్వహించిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం సేవా భావంతో విజయవంతంగా జరిగింది. వాలంటీర్లు స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, శివాలయ పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి తమ సేవాతత్వాన్ని చాటుకున్నారు."నేను కాదు – నువ్వే" అనే జాతీయ సేవా పథకం సూక్తిని ఆచరణలో చూపించారు. ఈ సందర్భంగా కార్యక్రమ అధికారి డా. ఎం. రమేష్ బాబు ఆహ్వానంతో దయానంద ఆర్య యువత బాధ్యతలపై విస్తరణ ఉపన్యాసం అందించారు. విద్య, పట్టుదల, నైతిక విలువలు, స్వీయ నియంత్రణ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు నిర్లక్ష్యం వల్ల కలిగే దుష్పరిణామాలపై హెచ్చరించారు. సమానత్వ సమాజ నిర్మాణానికి యువత ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. ఎన్. విజయలక్ష్మి, ఎ. కవిత, విష్ణుప్రియ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. శిబిరం ముగింపులో వాలంటీర్లలో సేవాస్ఫూర్తి మరింత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## ఇంద్రన్న కాలనీలో సీసీ రోడ్డు ప్రారంభం - ప్రజలకు ఉపశమనం

**కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో మున్సిపల్ నిధుల మంజూరు -- కాలనీవాసుల కృతజ్ఞతాభివందనం**



కుత్బుల్లాపూర్, మార్చి 26 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్ గ్రామం, ఇంద్రన్న కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో సమస్యకు పరిష్కారం లభించింది. కాలనీ వాసుల విజ్ఞప్తికి స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో చర్చించి, జిహెచ్ఎంసి నిధుల ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కొలన్ హన్మంత్ రెడ్డి, ప్రజల సమస్యల పరిష్కారం తన ముఖ్య లక్ష్యమని, కాలనీల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం కాలనీ వాసులు ఆయనను శాలువాతో సత్కరించి, తమ సమస్యను పరిష్కరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాలనీ ప్రతినిధులు కుంచెల సైదప్ప, కుంచల రాము, సరళ, లక్ష్మన్న, ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, సభావత్ రామచందర్ నాయక్, నాగరాజు, వెంకట్ రెడ్డి, గట్టయ్య, ఆనంద్, మోహన్ రెడ్డి, శ్రీకాంత్ పంతులు, సంపత్ పంతులు, వాసు, సంజీవ రెడ్డి, విష్ణు, రామకృష్ణ, మల్లేష్, రజినీకాంత్, నాని, శ్రీను, మహేష్, కనకరాజు, వెంకటలక్ష్మి, సత్యవతి, రమణబాబు, రాయుడు, శ్రీనివాస్, శేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.--- ప్రజల అవసరాలకు వెంటనే స్పందించే నాయకత్వానికి ఇది మరో నిదర్శనం అని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అవినీతి కేసులో

# ఎస్ఐ అరెస్ట్

ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఒక రియల్టర్ వ్యవహారంలో మధ్యవర్తిత్వం చేసేందుకు ఎస్సై అశోక్ రూ. 40,000 లంచం డిమాండ్ చేశారు. బేరసారాల తర్వాత రూ. 20,000కు ఒప్పందం కుదిరినట్లు సమాచారం. బాధితుడు ఈ విషయంపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో, వారు పథకం ప్రకారం వల పన్ని ఎస్సైను పట్టుకున్నారు.

ఈ అరెస్ట్ మమడ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రజలకు సేవ చేయాల్సిన ఒక పోలీసు అధికారి అవినీతికి పాల్పడటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. బాధితుడు అందించిన సమాచారం మేరకు ఏసీబీ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించారు.

అరెస్ట్ అనంతరం ఏసీబీ అధికారులు ఎస్సై అశోక్‌పై కేసు నమోదు చేసి, తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పోలీసు శాఖలో అవినీతిపై మరోసారి ఈ సంఘటన చర్చకు తెరలేపింది.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**-- తహసిల్దార్ కు సీపీఐ(ఎం) వినతి**



కారేపల్లి,మార్చి 26(విజన్ ఆంధ్ర) రైతులు పండించిన వరి,మొక్కజొన్న పంటలకు మద్దతు ధర కల్పించటానికి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది.దీనికి సంబంధించి సింగరేణి తహసిల్దార్ కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖరీఫ్ లో పత్తి, మిర్చి దెబ్బతిని ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న పంటను రైతులు ఎంచుకొని విరివిగా వేశారన్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ. 2400 ఉండగా ప్రైవేటు వ్యాపారస్తులు మాత్రం మొక్కజొన్నలను క్వింటా రూ.1600 కు కొనుగోలు చేస్తున్నారన్నారు.ప్రభుత్వ కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తమ పంటను అరకొర ధరకు అమ్మకానికి పెడుతున్నారన్నారు. పంటలను మద్దతు ధరలకు అమ్ముకోవడానికి మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటకు గిట్టుబాటు ధర అందించాలని,వరితో పాటు మొక్కజొన్నకు కూడా బోనస్ ను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. వరి,మొక్కజొన్న పంటలు వేయ్యవద్దని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్న మాటలు రైతాంగానికి ఆందోళన గురి చేస్తున్నాయన్నారు.పంటలు రైతు చేతికి వస్తున్న ప్రస్తుత తరుణంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని లేనియెడల రైతులను కూడగట్టి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు,నాయకులు తలారి దేవ ప్రకాష్, పోడు భూముల సంఘం నాయకులు పాసిని నాగేశ్వరరావు,ఈసం వెంకటేశ్వర్లు,అరేం రవి, భూక్య మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కడప,మార్చి 26 (విజన్ ఆంధ్ర) గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ భవన సముదాయంలోని ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఈ. శ్రీకాంత్ రెడ్డి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు లక్ష్మణ్ రావు(బిజెపి), జనార్ధన్, జబీవుల్లా (తెదేపా), గౌస్ పీర్ (కాంగ్రెస్), ఫయాజ్ అహ్మద్(వైసిపి) డా.శ్రీనివాసులు (ఆప్), విశ్వనాథ్ (జేఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న జెడ్పి సర్వసభ్య సమావేశం

## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



కడప, మార్చి 26 (విజన్ ఆంధ్ర) కడపలోఈ నెల 28న జరిగే జెడ్పి సర్వసభ్య సమావేశానికి.అన్ని శాఖల జిల్లా అధికారులు.ప్రగతి నివేదికలతో పాటు అభివృద్ధి ప్రతిపాదనల సమగ్ర సమాచారంతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కడప జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 28 (శనివారం) ఉదయం 9.30 లకు సర్వసభ్య సమావేశం జరుగుతుందని, జెడ్పి చైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. కావున జిల్లా పరిషత్ సర్వసభ్య కమిటీ సభ్యులందరూ జిల్లాలో అభివృద్ధి ప్రగతి నివేదికలతో పాటు.అభివృద్ధి చేయాల్సిన అంశాల ప్రతిపాదనలకు సంబంధించి సమగ్ర సమాచారంతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

ముధోల్: 26మార్చ్:విజన్ ఆంధ్ర : ప్రభుత్వం ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు అందజేస్తుందని సర్పంచ్ రుచిత -దిగంబర్ అన్నారు. బుధవారం మండలంలోని విట్టోలి గ్రామంలో సర్పంచ్, పశువైద్యాధికారి రవీందర్ లు పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గాలికుంటు వ్యాధి పశువులకు వేగంగా వ్యాప్తి జరుగుతుందన్నారు.ప్రతి రైతు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. టీకాలు వేయించుకోకపోతే పాల ఉత్పత్తి శాతం తగ్గిపోవడం తో పాటు పశువులు తినలేక బలహీనంగా మారుతాయ అన్నారు.దీంతో గ్రామంలో సుమారు 200 పైగా పశువులకు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ శివరాజ్ తో పాటు రైతులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# గురుకులంలో భోజనంపై కలెక్టర్ ఆగ్రహం

## - శేరిపల్లి బందారం గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నాణ్యతలో లోపాలపై హెచ్చరిక



దౌల్తాబాద్,మార్చి(26) విజన్ ఆంధ్ర: శేరిపల్లి బందారం గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. గురువారం జరిగిన ఈ తనిఖీలో మధ్యాహ్న భోజన నిర్వహణ వసతి సదుపాయాలు శుభ్రత వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

మధ్యాహ్న భోజనంగా విద్యార్థులకు అందిస్తున్న అన్నం, బెండకాయ కూర, పాలకూర పప్పు, రసం, నెయ్యి, పెరుగు వంటి వంటకాలను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్ ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాలకూర పప్పు పలుచగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీ ఇళ్లలో కూడా ఇలాగే వండుతారా అంటూ వంట సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వంటగది, డైనింగ్ హాల్‌ను పరిశీలించి ఎల్లప్పుడూ పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి ఆదేశించారు. ఆహారం తయారీ నుంచి వడ్డింపు వరకు ప్రతి దశలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

కలెక్టర్‌కు విద్యార్థుల వసతి సమస్యలను ప్రిన్సిపల్ వివరించారు. మరుగుదొడ్లు మైదానంలో ఉండటంతో రాత్రి వేళల్లో విద్యార్థులు భయపడుతున్నారని చెప్పగా దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వసతి గృహంలోనే మరుగుదొడ్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేసేందుకు ఈడబ్ల్యూఐడిసి అధికారులను పంపించి నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించేలా చూస్తామని తెలిపారు.

విద్యార్థుల క్రమశిక్షణ,ప్రవర్తన, విద్యా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. చదువు, భోజనం, వసతి విషయాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు కావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.

# పెన్ పహాడ్ చెంతకే కార్పొరేట్ వైద్యం

## 28న ఉచిత మెగా హెల్త్ క్యాంప్ !



పెన్ పహాడ్, మార్చి 26( విజన్ ఆంధ్ర): మండల ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పెన్ పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈనెల 28వ తేదీన పి.హెచ్.సి ఆవరణలో భారీ స్థాయిలో 'మెగా ఉచిత వైద్య శిబిరాన్ని' నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నిపుణులైన వైద్యుల సేవలను గ్రామీణ ప్రజలకు ఉచితంగా అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ మెగా క్యాంప్‌లో స్త్రీల వ్యాధులు, చిన్నపిల్లల వైద్యం, కంటి సమస్యలు, ఎముకల వ్యాధులు, దంత,సాధారణ ఆరోగ్య సమస్యలకు సంబంధించి అనుభవజ్ఞులైన స్పెషలిస్ట్ వైద్యుల బృందం అందుబాటులో ఉంటుంది. రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి ఉచితంగా మందుల పంపిణీ,నిపుణుల సలహాలు అందించనున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక దగ్గు వంటి క్షయ (టీబీ) లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వారికి ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది ప్రతి ఉప కేంద్రం నుండి కనీసం 50 మంది లబ్ధిదారులను గుర్తించి క్యాంప్‌కు తీసుకురావాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. వైద్య సేవలు పొందగోరే వారు తమ వెంట తప్పనిసరిగా ఆధార్ కార్డును తీసుకురావాలని, దీనివల్ల నమోదు ప్రక్రియ వేగంగా జరుగుతుందని సూచించారు. మండల ప్రజలందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స పొందాలని డాక్టర్ రాజేష్ విజ్ఞప్తి చేశారు.

# రజత కాంతుల్లో మెరిసిపోతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవ శోభ

ఒంటిమిట్ట, మార్చి 26 (విజన్ ఆంధ్ర) ఒంటిమిట్ట లోని పవిత్రక్షేత్రమైన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల హృదయాలను పరవశింపజేసేలా టిటిడి అత్యంత వైభవంగా విద్యుత్ అలంకరణలను చేపట్టింది. వెన్నెలను తలపించే వెలుగుల మధ్య ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక ఆనందాన్ని ప్రసరింపజేస్తూ భక్తులకు దివ్యానుభూతిని అందిస్తున్నాయి.ఒంటిమిట్ట ఆలయం లోపల మరియు వెలుపల ప్రాంతాలు,పరిసర ప్రాంతాలు, టిటిడి భవనం, వాహన మండపం, ఆలయం ముందు గార్డెన్, ప్రధాన కూడళ్లు, అలాగే ఒంటిమిట్ట నుండి మాధవవరం వరకు మార్గమంతా విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. నాలుగు మాడ వీధులు, పుష్కరిణి, పార్కింగ్ ప్రాంతం, ఒంటిమిట్ట పరిసర ప్రాంతాలు, కల్యాణ వేదిక తదితర ప్రాంతాలు రాత్రివేళల్లో రజత కాంతులతో మెరిసిపోతూ బ్రహ్మోత్స వాలకు అపూర్వమైన శోభను చేకూర్చుతున్నాయి.

బ్రహ్మోత్సవాల సందర్భంగా 30కి పైగా దేవతామూర్తుల పెద్ద బొమ్మలు,70కు పైగా ప్రత్యేక డిజైన్ బోర్డులు, అలాగే అనేక అద్భుత ఇల్యూమినేషన్ బోర్డులను ఏర్పాటు చేశారు. దేవతామూర్తుల పెద్ద బొమ్మలలో శ్రీరామ పట్టాభిషేకం, శ్రీరామ కల్యాణం, అయోధ్య రాముడు, రామబాణం, ఏనుగు మీద శ్రీవారు, గరుత్మంతుడిపై శ్రీవారు, శ్రీ పద్మనాభ స్వామి, అమ్మవారి త్రిడీ రూపం, శ్రీరాముడు -- శబరి, దశావతారాలు, అష్టలక్ష్ములు వంటి దివ్యరూపాలు విద్యుత్ కాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సౌందర్యాన్ని పంచనున్నాయి.అదేవిధంగా 20 వేల సీరియల్ లైట్స్, 10 వేల ఫ్లడ్ లైట్లు,500 రంగు రంగుల లైట్లు, 40 జనరేటర్లు, వివిధ రకాల తోరణాలతో ఒంటిమిట్ట అంతా ప్రకాశవంతంగా మారి బ్రహ్మోత్సవాల వైభవాన్ని మరింత పెంచనున్నాయి.

**ప్రత్యేక ఆకర్షణగా కల్యాణ వేదిక**

ఏప్రిల్ 1న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలి రానున్నారు. వారి సౌకర్యార్థం కల్యాణ వేదిక పరిసరాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతం మరియు ఆలయ పరిసరాల్లో 24 ఎల్.ఈ.డి వీడియో డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా భక్తులు ఎక్కడి నుంచైనా శ్రీ సీతారాముల దివ్య కల్యాణాన్ని కనులారా వీక్షిస్తూ భక్తి పరవశంలో తేలియాడేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# విద్యుత్ కార్మికుల ఆవేదన గళం

## - రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు

## ఆర్టిజన్, అన్‌మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆందోళన -- వెంటనే స్పందించాలంటూ ప్రభుత్వానికి హెచ్చరిక

పేట్ బషీరాబాద్, మార్చి 26 (విజన్ ఆంధ్ర): తెలంగాణలో విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్, అన్‌మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ కార్యాలయాల ఎదుట కార్మికులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జీడిమెట్ల డివిజన్ కార్యాలయం, మేడ్చల్ డివిజన్ కార్యాలయం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్లకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డు సేవా నియమావళి (ప్రస్తుతం అమలులో ఉన్న నిర్వహణ సేవా నియమాలు) అమలు చేయాలి. ఉత్తర మరియు దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థల్లో అన్‌మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా విలీనం చేయాలి.

2016 డిసెంబర్ 4కు ముందు అర్హతలు ఉన్నప్పటికీ ఇప్పటికీ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్న వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలి. పీస్ రేటు కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలి. 2026 వేతన సవరణను తక్షణమే అమలు చేయాలి. కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, తమ డిమాండ్లు న్యాయమైనవని, వాటిని నిర్లక్ష్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో మరింత ఉధృతమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మెడ్చల్ నాయకులు కే రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి, జి మధు, శేఖర్, పద్మారావు, ప్రకాష్, ఎస్ డి అలీ, గౌతమ్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

**ప్రభుత్వం వెంటనే స్పందించాలి:**

విద్యుత్ సరఫరాలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ కార్మికుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నన్నకు ఆహ్వానం

బెల్లంపల్లి మార్చి 26 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని ప్రసిద్ధ కోదండ రామాలయంలోఈనెల 27న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్యని ఆలయ నిర్వాహకులు, భక్తులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయానికి వెళ్లిన ప్రతినిధులు పూజా కార్యక్రమాలు నిర్వహించి, మహోత్సవానికి విచ్చేసి ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. శ్రీ సీతారాముల కళ్యాణం హిందూ సంప్రదాయంలో అత్యంత పుణ్యకార్యంగా భావించబడుతుంది. ప్రతి సంవత్సరం ఈ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా భారీ స్థాయిలో భక్తులు పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పరిసరాలను అలంకరించడం, భక్తులకు త్రాగునీరు, ప్రసాదం, పార్కింగ్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు కమిటీ సభ్యులు చర్యలు తీసుకుంటున్నారు. మహోత్సవం సందర్భంగా వేద పండితుల చేత ప్రత్యేక పూజలు, హోమాలు, మంగళవాయిద్యాల నడుమ సీతారాముల కళ్యాణం



ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి సమీప ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆహ్వానానికి స్పందిస్తూ, శ్రీ సీతారాముల ఆశీస్సులతో కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. భక్తులతో కలిసి ఈ పుణ్యకార్యానికి హాజరవుతానని తెలిపారు.

# బెల్లంపల్లి అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం

## - కలెక్టర్ కుమార్ దీపక్

## - 32.42 కోట్ల అంచనా బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

బెల్లంపల్లి, మార్చి 26 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 2026-27 బడ్జెట్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, ఎమ్మెల్యే గడ్డం వినోద్, సబ్ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్‌పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్‌పర్సన్ సత్యనారాయణ హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించాలంటే పన్నుల వసూళ్లు 100 శాతం జరగాలని సూచించారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రూ.2.50 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు.

అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, సోలార్ లైటింగ్ ఏర్పాటు, త్రాగునీటి సరఫరా మెరుగుదలపై పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ద్వారా ఆదాయం పెంచాలని, మున్సిపల్ షాపుల అద్దెల వసూళ్లు క్రమబద్ధంగా చేయాలని సూచించారు.

2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.32.42 కోట్ల అంచనా బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఇందులో రూ.4.77 కోట్లు సాధారణ ఆదాయం, రూ.26.28 కోట్లు గ్రాంట్లు, రూ.81 లక్షలు డిపాజిట్లు, రూ.55 లక్షలు నిల్వగా ఉన్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని 34 వార్డుల్లో ఒక సంవత్సరంలో మురికివాడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పారిశుద్ధ్యం, పాఠశాలల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రజాప్రతినిధులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్‌అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాల వారిగా బస్సుల అవసరాలు ,కొత్త రూట్లు ,బస్ స్టేషన్‌ల అభివృద్ధి పై ఆర్టీసీ కార్యాచరణ

## -మహా లక్ష్మీ ద్వారా పెరుగుతున్న రద్దీ పై ప్రయాణికులకు మౌలిక సదుపాయాల కల్పన పై ఆర్టీసీ యాక్షన్ ప్లాన్

## -వారంలో మహిళా సమైఖ్య సంఘాల ద్వారా వివిధ జిల్లాలకు 350 ఆర్టీసీ బస్సులు

మహబూబ్ నగర్, వరంగల్ , నిజామాబాద్ జిల్లా మంత్రులు ,ఎమ్మెల్యేలు తో ఆర్టీసీ అధికారుల సమక్షంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖాముఖి

నిజామాబాద్ మార్చ్26:( విజన్ ఆంధ్ర ) మహా లక్ష్మీ పథకం ద్వారా ఉమ్మడి జిల్లాల వారిగా ప్రతి నియోజకవర్గంలో అవసరమైన ఆర్టీసీ పరమైన అంశాలపై ఉమ్మడి జిల్లాల వారిగా అసెంబ్లీ మీటింగ్ హాల్ లో మహబూబ్ నగర్, వరంగల్ , నిజామాబాద్ జిల్లాల ప్రజా ప్రతినిధులతో రెండవ రోజు ఆర్టీసీ ఉన్నతాధికారులు సమక్షంలో నియోజకవర్గానికి కావలిసిన ఆర్టీసీ అవసరాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు.సమావేశంలో మంత్రులు జూపల్లికృష్ణారావు,వివేక్ వెంకట్ స్వామి, సీతక్క , వాకిటి శ్రీహరి లు పాల్గొని ఇంచార్జి గా ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలతో పాటు వారి నియోజకవర్గాల్లో కావాల్సిన వాటిపై అధికారులను కోరారు. మహబూబ్ నగర్ జిల్లా పై మంత్రులు జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరిలు మాట్లాడుతూ జిల్లాల్లో కొత్త రూట్ లలో బస్సులు కావాలని ,విద్యార్థుల కాలేజీ సమయానికి బస్సులు నడపాలని సూచించారు. చిన్న పల్లెలకు మినీ బస్సులు నడిపేలా ప్రణాళికలు రూపొందించాలని తాను ఇంచార్జి మంత్రి గా ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో బస్సుల కెనెక్టివిటీ పెంచాలని కోరారు. చెన్నూరు లో బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని



,ఇంచార్జి మంత్రి గా ఉన్న ఉమ్మడి మెదక్ జిల్లాలో కొత్త రూట్లలో బస్సులు నడిపించాలని సూచించారు. ములుగు జిల్లాలో ఏటూరు నాగారం బస్ డిపో ములుగు జిల్లా కేంద్రానికి మంజూరైన బస్ స్టేషన్ పనులు ఆలస్యంగా నడుస్తున్నాయని వాటి పనులు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. మే డారం సమ్మక్క సారలమ్మ ఆలయం వద్ద శాశ్వత పరిష్కారంగా బస్ స్టేషన్ నిర్మించాలని కోరారు. అందుకు దేవాదాయ శాఖ ,టూరిజం నుండి ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు.శని, ఆదివారాల్లో హనుమకొండ నుండి మేడారం కి బస్సులు వేయాలని కోరారు.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తన నియోజకవర్గంలోని రేగొండ లో శంకుస్థాపన చేసుకున్న బస్ స్టేషన్ పనులు వేగవంతం చేయాలని కోరారు. వరంగల్ లో కాకతీయ యూనివర్సిటీ కి ప్రత్యేక బస్సులు నడిపించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. పురాతన హనుమకొండ బస్ స్టేషన్ మోడర్న్ బస్ స్టేషన్ గా మార్చాలని వర్షకాలంలో వరద లో బస్ స్టేషన్లో కి నీళ్ళు వస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. హనుమకొండ బస్ స్టేషన్ ను అభివృద్ధి చేస్తే ఆర్టీసీ కమర్షియల్ గా ఆదాయం వస్తుందన్నారు. నర్సంపేట బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కోరారు. నెక్కొండ బస్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని నెక్కొండ నర్సంపేట మధ్య జల్లి గ్రామంలో ఉన్న ఆర్టీసీ స్థలంలో బస్ స్టేషన్ నిర్మించాలని కోరారు. మహబూబబాద్ లో ఆరు కొత్త రూట్ లలో బస్సులు వేయాలని ఎమ్మెల్యే మురళీ నాయక్ కోరారు.

కొత్త రూట్లలో బస్సులు వేయాలని కోరారు,వర్ధన్నపేట లో ఉన్న ఆర్టీసీ స్థలంలో డ్రైవర్ శిక్షణ స్కూల్ ఏర్పాటు చేయాలని కొత్త రూట్ లలో బస్సులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు.పాలకుర్తి బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు. జనగామ నియోజకవర్గంలో అదనపు బస్సులు వేయాలని ,కొమురవెల్లి బస్ స్టేషన్ ఆధునీకరించాలని కోరారు. హుస్నాబాద్ ,సిద్దిపేట డిపో నుండి జనగాం కి రావాల్సిన బస్సులు పెంచాలని కోరారు. జనగాం ,హైదరాబాద్ జాతీయ రహదారి పై పెంబర్తి వద్ద బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.నిజామాబాద్ జిల్లా నుండి ఎల్లారెడ్డి లో గత ఏడాది అధునాతన బస్ స్టేషన్ నిర్మించడం వల్ల ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. తమ నియోజకవర్గంలో కొత్త రూట్ లు ,కొత్త బస్సులు , బస్ స్టేషన్లు కావాలని అడిగారు. బాన్సువాడ నియోజకవర్గానికి అదనపు బస్సులు కావాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కోరారు.పురాతన నిజామాబాద్ బస్ స్టేషన్ ను అధునాతన హంగులతో నిర్మించాలని కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి స్థలం ఉందని ఎమ్మెల్యే ధన్పల్ సూర్యనారాయణ తెలిపారు. ఇప్పుడున్న బస్ స్టేషన్ ను క్లీన్ చేయించడం,డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేయడం ,పార్కింగ్ సౌకర్యాలు లేవని తెలిపారు. ఆర్మూర్ బస్ స్టేషన్ శిథిలావస్థకు చేరుకుందని కొత్త బస్ స్టేషన్ నిర్మించాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తెలిపారు.

# పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం



జహీరాబాద్ మార్చ్ 26 (విజన్‌ఆంధ్ర) : జహీరాబాద్ పట్టణంలో గురువారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో నిర్వహించిన కళాశాలల బంద్ విజయవంతమైంది. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదల, విద్యారంగానికి అధిక నిధుల కేటాయింపు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కు పెండింగ్ నిధుల విడుదల వంటి డిమాండ్లతో ఈ బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు డివిజన్ అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్‌గా ఈ నిధులు అందిస్తామని, విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నప్పటికీ, అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆ హామీలు అమలు కాలేదని విమర్శించారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు దాదాపు రూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఇటీవల మార్చి 20న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా విద్యారంగానికి కేవలం 8.2 శాతం మాత్రమే నిధులు కేటాయించడం నిరాశ కలిగించిందన్నారు. నిధుల కొరత కారణంగా విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు అందడం లేదని, ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో చదివే విద్యార్థులకు సుమారు రూ.218 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి పి.డి.ఎస్.యు గతంలో అనేక ఆందోళనలు నిర్వహించిందని, చలో అసెంబ్లీ, మంత్రుల క్వార్టర్స్ ముట్టడి, 2025 జూలైలో 72 గంటల విద్యాసంస్థల బంద్ వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడించిన సందర్భంలో కేసులు ఎదుర్కొన్నప్పటికీ వెనక్కి తగ్గలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, విద్యారంగానికి తగిన నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో ప్రభుత్వం వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ నాయకులు గోపాల్, అనిరుద్, మహేష్, రమేష్, సునీల్, ప్రశాంత్, రాకేష్, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి సంబంధంలేని ఏఐవైఎఫ్ నాయకులు అరెస్ట్

## - అరెస్టు తీవ్రంగా ఖండించిన ఏఐవైఎఫ్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 26 : తెలంగాణ అసెంబ్లీ ముట్టడి పిలుపును ఏ ప్రజా సంఘాలు ఇస్తున్నాయో తెలుసుకోకుండా ప్రభుత్వానికి ఎవరు మద్దతు ఇస్తున్నారో స్థానిక పోలీసులు తెలుసుకోలేకపోవడం బాధాకరమని,గురువారం రోజున సిద్దిపేట జిల్లా ఏఐవైఎఫ్ నాయకులను తొందరపడి అరెస్ట్ చేయడం పోలీసుల నిర్లక్ష్యం అని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో రాజ్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై ఓ నిరుద్యోగ ప్రజా సంఘం చలో అసెంబ్లీకి

పిలుపునిస్తే ఎలాంటి సంబంధం లేని అఖిల భారత యువజన సమాఖ్య, తెలంగాణ రాష్ట్ర సమితికీ (ఏఐవైఎఫ్) సిద్దిపేట జిల్లా నాయకులకు ఎలాంటి సంబంధం లేకున్నా హుస్నాబాద్ లో జనగాం రాజ్ కుమార్, బెజ్జంకిలో మహేష్,అక్కన్నపేటలో బిచ్చల శ్రీనివాస్ లను అక్రమంగా అరెస్ట్ లు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి పాలనలో యువత జీవితాల్లో జరుగుతున్న అన్యాయంపై ఇంకా ఎన్నడూ దృష్టి సారిస్తారన్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి చెల్లించకుండా కాంగ్రెస్ పాలనలో కాలం గడుపుతున్నారు.ఏ కార్యక్రమం ఎవరు నిర్వహిస్తున్నారో తెలుసుకోవాలన్నారు.నిరుద్యోగుల యువత విద్యార్థుల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న స్వరాష్ట్రంలో ఇప్పటికైనా సీఎం అసెంబ్లీలో ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



## - పేదలకు అండగా కాంగ్రెస్ నాయకత్వం

## -కుత్బుల్లాపూర్‌లో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేసిన కొలన్ హనుమంత్ రెడ్డి

## - అనారోగ్య బాధితులకు ఊరట

కుత్బుల్లాపూర్, మార్చి 26 (విజిల్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందింది. చికిత్స ఖర్చులను భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు లబ్ధిదారులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించారు. రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్రచికిత్సల నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈ మేరకు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు మంజూరి పత్రాలు, చెక్కులు అందజేశారు. లబ్ధిదారులు , మంజూరైన మొత్తం వివరాలు ఇలా ఉన్నాయి:

దూలపల్లి నివాసి మేఘన దప్పు -- ముప్పై వేల రూపాయలు

జీడిమెట్ల నివాసి వీరమళ్ళ శ్రీరాములు -- అరవై వేల రూపాయలు

కుత్బుల్లాపూర్ నివాసి సావిత్రి మానెనూరు -- నలభై ఒక వేల రూపాయలు బహదూర్‌పల్లి నివాసి ఆర్ సతీష్ -- యాభై ఐదు వేల రూపాయలు దూలపల్లి నివాసి తుడుము రాజ్‌కుమార్ -- పదిహేడు వేల ఐదు వందల రూపాయలు

ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఆపద్బాంధవంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని చికిత్స పొందాలని సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం: భానుప్రకాష్



## - ఏప్రిల్ 12న 'గజ్వేల్ ప్రోమో రన్'

గజ్వేల్, 26 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు మరియు వ్యాయామం ఎంతో అవసరమని, "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాలని గజ్వేల్ న్యూరో ఆసుపత్రి నిర్వాహకులు భానుప్రకాశ్ పిలుపునిచ్చారు. గజ్వేల్ రన్నర్స్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 12న నిర్వహించనున్న 'గజ్వేల్ ప్రోమో రన్' కోసం ఆయన తన వంతు సహకారంగా రూ. 25,000 విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో నిర్వహించే ఈ పరుగులో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రన్నర్స్ యూత్ సభ్యులు నిఖిల్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, దుంబాల లింగారెడ్డి, కరుణాకర్, మధుసూదన్ రెడ్డి, కోటె స్వామి, రాజు, ప్రభాకర్, నరేందర్, సంతోష్, కన్నా సంగెపు, కిరణ్, శ్రీనివాస్, రామకృష్ణ మరియు గజ్వేల్ న్యూరో ఆసుపత్రి పీఆర్ఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సిపిఐ కార్యాలయంలో జిల్లా సమావేశం

## - మహాసభలకు పిలుపు



బెల్లంపల్లి మార్చి 26 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కౌన్సిల్ విస్తృత సమావేశం డా. శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు దళితుల సమస్యలు, ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా స్పందించారు. దళిత హక్కుల పోరాట సమితి నిర్మాణ బాధ్యులు దాగం మల్లేష్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాలైనా దళితుల జీవన స్థితిలో మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా నిధులు విడుదల చేయడంలో విఫలమైందని ఆరోపించారు. దళితుల జనాభాకు అనుగుణంగా నిధులు తక్షణమే విడుదల చేసి అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులపై హింస పెరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అంబేద్కర్ అభయ హస్తం హామీ ప్రకారం రూ.12 లక్షలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ హక్కులను కచ్చితంగా అమలు చేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో కఠిన చర్యలు తీసుకోవాలని, బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, ఏప్రిల్ 17, 18 తేదీలలో వరంగల్‌లో జరగనున్న రెండవ రాష్ట్ర మహాసభలు, మందమర్రిలో నిర్వహించనున్న 3వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని దళితులు, మేధావులు, ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, జిల్లా అధ్యక్షులు డా. శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు మారుపెల్లి రవి, నాయకులు మామిడి గోపి, కామెర దుర్గయ్య, బండారి శంకర్, దేవికిరణ్, రెడ్డి సారయ్య, కట్ల పోచాలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఫలితాల్లో తానూర్ వివేకానంద స్కూల్ ప్రభంజనం

తానూర్, మార్చి 26(విజన్ ఆంధ్ర): తెలంగాణలో 2026-27 విద్యా సంవత్సరానికి నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో తానూర్ వివేకానంద స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు, మొదటి విడతలోనే ఈ పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు సీట్లు సాధించి రికార్డు సృష్టించారు, ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పి.రాజు, ప్రధానోపాధ్యాయులు విశాంత్, నర్సింగ్ మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల శిక్షణే ఈ విజయానికి కారణమని వారు పేర్కొన్నారు.

## శిథిలావస్థలో ఎస్సీ హాస్టల్ –
## – తాత్కాలిక మార్పు చర్యలు

బెల్లంపల్లి, మార్చి 26 విజన్ ఆంధ్ర : మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఇటీవల జరిగిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు దిశగా అధికారులు చర్యలు ప్రారంభించారు. బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాల బస్తీలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ ఎస్సీ హాస్టల్‌ను నూతన భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు తాత్కాలికంగా ఇతర ప్రాంతానికి మార్చాలని నిర్ణయించారు.

ఈ క్రమంలో గురువారం పాత జీఎం ఆఫీస్ భవనాన్ని పరిశీలించి, తాత్కాలిక హాస్టల్‌గా ఉపయోగించేందుకు అనుకూలతపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించాలని అధికారులు నిర్ణయించారు. ఈ పరిశీలనలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, సబ్ కలెక్టర్ మనోజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అలాగే విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు, హాస్టల్ వార్డెన్లు, ఇతర సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు.

## సుచిత్ర గన్ పార్క్‌కు ఓపెన్ జిమ్ డిమాండ్

### వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేయాలని జోనల్ కమిషనర్‌కు వినతి



కుత్బుల్లాపూర్, మార్చి 10 (విజన్ ఆంధ్ర): 287వ డివిజన్ పరిధిలోని సుచిత్ర ప్రాంతంలోని వెంకటేశ్వర ఎంక్లేవ్ కాలనీలో ఉన్న గన్ పార్క్ అభివృద్ధి కోసం స్థానిక ప్రజలు ముందుకొచ్చారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, అలాగే ఇప్పటికే ఉన్న వాకింగ్ ట్రాక్‌ను మెరుగుపరిచి టైల్స్ వేయాలని కోరారు. ప్రస్తుతం ట్రాక్ అసమానంగా ఉండడం వల్ల వృద్ధులు, మహిళలు, పిల్లలు నడవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... వెంకటేశ్వర గన్ పార్క్ ప్రాంత ప్రజలకు ముఖ్యమైన వినోద కేంద్రంగా మారిందని, కానీ సదుపాయాల లోపం వల్ల ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోలేకపోతున్నారని తెలిపారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే యువతతో పాటు అన్ని వయసుల వారికి ఆరోగ్య పరిరక్షణకు దోహదం అవుతుందని అభిప్రాయపడ్డారు. జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో స్థలాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. స్థానికులు కూడా పార్క్ అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టి, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరుతున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

### - చిలుకూరు ఎస్సై హనుమ నాయక్‌లి



చిలుకూరు మార్చి 26:( విజన్ ఆంధ్ర ) సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు చిలుకూరు మండలం లో జెర్రి పోతుల గూడెం గ్రామం లో డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, షీ టీమ్స్ పైన పోలీసు కళాభృందంతో విద్యార్థులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది

ఈ సందర్భంగా ా× హనుమాన్ నాయక్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, రోడ్డు నియమ నిబంధనలపై, గంజాయి మత్తు పదార్థాలపై, షీ టీమ్స్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోని సైబర్ మోసాలకు గురి కావద్దు అన్నారు. బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అన్నారు.సైబర్ మోసాలపై టోల్ ఫ్రీ నంబర్1930 కు పిర్యాదు చేయాలని అన్నారు.

ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం తెలిపారు. పోలీసు కళబృందం వారు సాంస్కృతిక, పాటలతో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ దుర్గ,మహిళా కానిస్టేబుల్ గౌతమి, కానిస్టేబుల్ సలీమ్, పోలీస్ కళా బృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, సత్యం,
చారి,కృష్ణ,నాగార్జున, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మ బిక్షం పేదల పక్షం

### - 15వ వర్ధంతి సందర్భంగా నివాళులు



మర్రిగూడ, మార్చి 26: విజన్ ఆంధ్ర : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మ బిక్షం 15వ వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవప్రదంగా స్మరించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ మాట్లాడుతూ, ధర్మ బిక్షం నైజాం ప్రభుత్వాన్ని గద్దె దించడంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలకు రూపకల్పన చేసి, పేద ప్రజల పెన్నిధిగా నిలిచారని కొనియాడారు.

అలాగే ఆయన శాసన సభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా ప్రజలకు విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా గీత కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ధర్మ బిక్షం కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన ఆశయాలతో ప్రేరణ పొందిన వేలాది మంది విద్యార్థులు, యువకులు కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, గీత పనివారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల నిరంజన్, సిపిఐ మండల నాయకులు అయితగోని వెంకటయ్య, వేముల సత్తయ్య, కర్నాటి అంజయ్య, ఎరుకల యాదయ్య పాల్గొన్నారు.

# "ప్రజాభిమానానికి ప్రతిరూపం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి"

### నియోజకవర్గ వ్యాప్తంగా 230కి పైగా గ్రామాల్లో ఘనంగా జన్మదిన వేడుకలు



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 26 మార్చి 2026: కల్వకుర్తి నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు విస్తృత స్థాయిలో ఘనంగా నిర్వహించబడ్డాయి.

నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు సుమారు 230కి పైగా గ్రామాల్లో ఫౌండేషన్ లబ్ధిదారులు, మద్దతుదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వేడుకలను నిర్వహించారు. ప్రధాన పట్టణాల్లో వాలంటీర్లు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎక్కడ చూసినా ఉత్సాహభరిత వాతావరణంలో జన్మదిన వేడుకలు కొనసాగాయి.


సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వయంగా హాజరు కాలేకపోయినప్పటికీ, ఆయనపై ఉన్న విశ్వాసం, సేవల పట్ల ఉన్న అభిమానంతో ప్రజలు స్వచ్ఛందంగా ఈ వేడుకలను నిర్వహించడం ఆయనకు నియోజకవర్గంలో పెరుగుతున్న ప్రజాభిమానానికి నిదర్శనమని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు.


ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ఐక్యత ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమాల్లో ఆమనగల్, వెల్దండ, కల్వకుర్తి, కడ్తల్, తలకొండపల్లి, మాడుగుల మండలాలకు చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, ఫౌండేషన్ సభ్యులు మరియు అనేక మంది ప్రజలు పాల్గొన్నారు.

## వంకాయ గూడెంలో అభివృద్ధి పనులు ప్రారంభం... సర్పంచ్ మల్లేష్...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 26) : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ వెన్నం మల్లేష్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని, వంకాయ గూడెం గ్రామానికి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రత్యేకంగా చొరవ తీసుకొని 15 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా గ్రామంలో సిసి రోడ్డుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు అనిల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్, నాయకులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



## ఉమ్మడి వరంగల్ జిల్లా

శుక్రవారం, మార్చి 27 - 2026


# పశువులకు టీకాలు వేయించాలి..!




-వరంగల్ కలెక్టర్ సత్యశారద

- అవగాహన చైతన్య రథాన్ని ప్రారంభించిన కలెక్టర్



2లో

## పన్నుల వసూళ్లలో...

# నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు..



2లో

-బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

## భద్రకాళి అమ్మవారికి ..

# లక్ష పుష్పఅర్చన ..

- ఎన్నిమిదో రోజుకు చేరిన వసంత నవరాత్ర ఉత్సవాలు



2లో

# పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

### వరంగల్ కలెక్టర్ సత్య శారద

### అవగాహన ప్రచార రథాన్ని ప్రారభించిన కలెక్టర్






**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 26(విజన్ ఆంధ్ర) :** రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.గీసుకొండ మండలం దసరు తండా గ్రామపంచాయతీ పరిధిలోని దసరు తండా, మంగళ తండా గ్రామాలలో ప్రజా పాలన--ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అమృత అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాడి రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వలన కలిగే నష్టాలు, పాడి పశువుల ప్రాధాన్యత మరియు వాటి ద్వారా మానవాళికి కలిగే లాభాలను వివరించారు.జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం. బాలకృష్ణ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి లక్షణాలు మరియు నివారణపై సంక్షిప్తంగా వివరించి, ముందస్తు టీకాలే ఉత్తమ రక్షణ అని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రథం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో పర్యటిస్తూ రైతులకు అవగాహన కల్పించనుంది.ఈ శిబిరంలో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడంతో పాటు, లేగదూడలు మరియు పెద్ద పశువులకు పురుగుమందులు అందించారు. అదేవిధంగా రైతులకు 75 శాతం సబ్సిడీపై పశు గ్రాస విత్తనాలు పంపిణీ చేశారు.గాలికుంటు వ్యాధి పశువుల పాల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించి, రైతులకు ఆర్థిక నష్టం కలిగించే




ముఖ్యమైన వ్యాధి. ఈ వ్యాధి వైరస్ ద్వారా వ్యాపించి, ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో ఎక్కువగా కనిపిస్తుందని. మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఈ వ్యాధి అధికంగా ప్రబలుతుంది. వ్యాధి నివారణ కోసం పశువులకు ముందుగానే టీకాలు వేయించడం అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో గాలికుంటు వ్యాధి నిరోధక ఉచిత టీకాల కార్యక్రమాన్ని మార్చి 10 నుండి ఏప్రిల్ 9, 2026 వరకు నిర్వహిస్తున్నారు. 2030 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత ప్రాంతంగా ప్రకటించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.ఈ కార్యక్రమంలో మొత్తం 115 పశువులకు టీకాలు అందించామని స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ గైని శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ పశువైద్య అధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కొమ్మాల పశువైద్య అధికారి డాక్టర్ గైని శ్రీనివాస్, డాక్టర్ రాధిక, సిబ్బంది చిరంజీవి, సుమన్, చందు, జితేందర్, గోపాల మిత్రులు ఇస్మాయిల్, రమేష్, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు

### హనుమకొండ కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### వరంగల్ పరిధి లోని పలు ప్రాంతాల్లో పన్ను వసూళ్లను క్షేత్రస్థాయి లో పరిశీలన....





**వరంగల్ మార్చి 26(విజన్ ఆంధ్ర) :** పన్ను వసూళ్లలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.పన్ను వసూళ్ల పరిశీలన లో భాగం గా గురువారం కలెక్టర్ వరంగల్ పరిధిలోని పోచమ్మ మైదాన్ ఈ-సేవ, చార్ బౌలి, మండి బజార్ ప్రాంతాలలో ఆకస్మికం గా తనిఖీలు చేపట్టి పన్ను వసూళ్ల తీరు ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పోచమ్మ మైదాన్ జంక్షన్ వద్ద గల బల్దియా ఈ సేవా కేంద్రాన్ని సందర్శించి పన్నుల సేకరణ తీరును పి ఓ ఎస్ ద్వారా సేకరిస్తున్న తీరును పరిశీలించారు.ఇప్పటికే రెవిన్యూ అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించినందున వారికి కేటాయించిన పన్నుల సేకరణ డిమాండ్, ఇప్పటివరకు జరిపిన వసూళ్లు, ఇంకా చేయాల్సిన పన్ను వసూళ్ల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పన్నులతో ముడిపడి ఉన్న పెనాల్టీ లను కూడా వసూళ్లు చేయాలని ఎలాంటి రిబేట్ అవకాశాలు లేవని పూర్తి స్థాయిలో పన్ను లు వసూళ్లు చేయాలని ఈ నెల 31 లోగా అనుకున్న లక్ష్యాలను చేరుకునే విధం గా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారి రావుల ఆనంద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోహైల్ వార్డు ఆఫీసర్ లు బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారికి లక్షపుష్పార్చన

### ఎనిమిదో రోజుకు చేరిన వసంత నవరాత్ర ఉత్సవాలు

### ఘనంగా నిర్వహణ

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 26(విజన్ ఆంధ్ర) :** వసంత నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా భద్రకాళి అమ్మవారికి లక్షపుష్పార్చన ఘనంగా నిర్వహించినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. భక్తిశ్రద్ధలతో పూజలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఓరుగల్లు మహానగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జరుగుతున్న వసంత నవరాత్ర మహోత్సవాలు గురువారంతో ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం అనంతరం కల్పోక్త విధానంలో జపహోమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.

అమ్మవారికి పసుపు రంగు చామంతి పూలతో లక్షపుష్పార్చన నిర్వహించారు. అనంతరం నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా పాజూరి శ్రీరాం శ్రావణి, సబిత, సమత, పబ్బ శివకుమార్ స్రవంతి, బీయాల అంజన్న అక్షర పాల్గొన్నారు. దేవాలయ ధర్మకర్తలు మోత్కూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, అనంతుల శ్రీనివాస్ పాల్గొన్నారు. పూజ అనంతరం దాతలకు అమ్మవారి శేషవస్త్రాలు అందజేసి ప్రసాదాలు ఇచ్చినట్లు దేవస్థాన ఈవో రామల సునీత తెలిపారు.



# బాధితులకు సత్వర న్యాయం అందించాలి

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిపి సన్ ప్రీత్ సింగ్

**సంగెం మార్చి 26 విజన్ ఆంధ్ర:** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం సంగెం పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న కమిషనర్ కు పోలీసులు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి నమోదు అయినా కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టుకు సంబంధించిన అంశాలపై రికార్డులను. సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. కేసుల నమోదు, విచారణ పురోగతి, స్టేషన్ నిర్వాహనపై అధికారులను ప్రశ్నించారు. అనంతరం సిపి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందనే పూర్తి నమ్మకాన్ని, భరోసాను కల్పించాలని, బాధితుల పట్ల సానుకూలంగా వ్యవరించి సత్వర న్యాయం అందించేలా చర్యలు



తీసుకోవాలని ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించబోమని స్పష్టం చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, వీధి నిర్వహణలో అలసత్వం లేకుండా, పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీసులు తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు. పోలీసులు ప్రజలకు స్నేహపూర్వకంగా సేవలు అందించాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రజల జీవన విధానం, స్థానికంగా జరుగుతున్న నేరాలు, రౌడీ షీటర్లు,



అనుమానితులపై వివరాలను ఎస్సై వంశీకృష్ణను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది పనితీరు, బీట్ వ్యవస్థ, పెట్రోలింగ్, నిర్మాణపై సమీక్ష నిర్వహించారు. ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీసులు తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, మామునూర్ ఏసిపి వెంకటేష్, పర్వతగిరి సీఐ రాజగోపాల్, స్థానిక ఎస్సై వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలో పేలుడు పదార్థాల నిల్వలు

### బీరన్నకుంటలో ప్రమాదకర పేలుడు పదార్థాల పట్టివేత

### ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన మహిళ

### జిలెటిన్ స్టిక్స్,డిటోనేటర్లు, అమ్మోనియం నైట్రేట్ సీజ్

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 26(విజన్ ఆంధ్ర) :** వరంగల్ నగరంలో ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను అక్రమంగా నిల్వ చేశారు. ఎటువంటి అనుమతులు పొందకుండానే జిలెటిన్ స్టిక్స్,డిటోనేటర్లు, అమ్మోనియం నైట్రేట్స్, కార్డేస్ వైర్ బిండల్స్ ను జనవాసాల మధ్య ఉన్న ఇంట్లోనే మహిళ నిల్వ చేశారు.ఈ అంశంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు పక్కా సమాచారం అందుకొన్నారు.టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎలిగేటి మధుసూదన్ పర్యవేక్షణలో ఇన్స్ పెక్టర్ బాబులాల్ సారథ్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు.మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరన్నకుంటలోని శివరాత్రి అనిత (38)తన ఇంట్లో అక్రమంగా నిల్వ చేశారు. 41 జిలిటీన్ స్టిక్స్, 80



డితోనేటర్స్, 17 కార్డేస్ వైర్ బండిల్స్, 5 అమ్మోనీయం నైట్రేట్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు.21 వేల 450 రూపాయల విలువైన వాటిని పట్టుకొని లోకల్ పోలీసులకు అప్పగించారు.?తదుపరి విచారణ కోసం నిందితురాలిని మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించారు.

# కల్తీ కారం తయారీ కేంద్రంపై దాడులు..




### తొడిమేలతో కారం పొడి తయారీ

### ఫుడ్ సేఫ్టీ,పోలీసుల సంయుక్తంగా దాడి

### వరంగల్ లో వ్యాపారుల మోసం బట్ట బయలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 26(విజన్ ఆంధ్ర) :** కారంపొడి పేరుతో అక్రమార్జనకు పాల్పడుతున్న వ్యాపారుల మోసాలను అధికారులు గుట్టురట్టు చేస్తున్నారు. సునాయాసంగా డబ్బును సంపాదించేందుకు గాను అమాయక ప్రజలను మోసం చేస్తున్న కారం పొడి తయారీదారుల అక్రమాలపై అధికార యంత్రాంగం ఫోకస్ చేస్తోంది. ప్రజల ఆరోగ్యంతో చేలాగాటమాడుతున్న వ్యాపారుల బాగోతాన్ని బట్ట బయలు చేస్తున్నారు. అక్రమార్కుల చీకటి బాగోతాన్ని అధికారులు గుర్తించి కొరడా ఝులిపిస్తున్నారు.

వరంగల్ ఎనుమాముల మార్కెట్ సమీపంలోని ఓ ఇండస్ట్రీస్ పై ఆహార నియంత్రణ శాఖ అధికారులు, పోలీసులు మెరుపు దాడులు చేశారు. మిర్చి తొడిమలతో కల్తీ కారం తయారు చేస్తున్నట్లు గుర్తించారు. 70 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఆహార భద్రతా అధికారులు కృష్ణమూర్తి, మౌనికతో కలిసి ఏనుమాముల ఇన్స్ పెక్టర్ జువ్వాది సురేశ్ ఈ తనిఖీలు చేపట్టారు. నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# విద్యార్థుల పఠన శక్తి పెరగాలి

### పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి

**పర్వతగిరి, మార్చి 26 ( విజన్ ఆంధ్ర ):** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా పాఠశాల స్థాయిలో గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో ఓపెనింగ్ రీడింగ్ రూమ్ బుక్స్ ఎగ్జిబిషన్ అనే కార్యక్రమాన్ని మండల కేంద్రాల్లో ని జడ్పీహెచ్ఎస్ పలాసగిరి పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి విచ్చేసి పాఠశాలలో విద్యార్థుల పఠన శక్తిని పరిశీలించి పిల్లలకు తగు సూచనలు చేసినారు. విద్యార్థులకు గ్రంథాలయ పఠన అలవాట్లు వారి ఉన్నత




అభివృద్ధికి పునాదులని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, మాట్లాడుతూ పుస్తకాలు చదివే అలవాటును విద్యార్థులకు బాల్యం నుండే అలవాటు చేయాలని అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. గ్రంథాలయ ఇన్చార్జ్ శ్రీమతి డి. రాధా కృష్ణకుమారి , బి . రేఖ లను ప్రశంసించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణ పురోగతిపై సమీక్ష




**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 26(విజన్ ఆంధ్ర) :** దేవాదుల జె. చొక్కారావు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూసేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నర్సంపేట, దుగ్గొండి, రాయపర్తి, వర్ధన్నపేట, నల్లబెల్లి మండలాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి, ముందస్తు నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రాజెక్ట్ అమలు సజావుగా కొనసాగేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, ఆర్డీఓలు సుమ, ఉమారాణి, సంబంధిత మండలాల తహసీల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఏనుగల్లు పూజారి వెంకటాచార్యులు ఆత్మహత్య ప్రయత్నానికి నాకు ఎలాంటి సంబంధం లేదు

### ఏనుగల్లు సర్పంచ్ తొర్రి పద్మ వివరణ



**పర్వతగిరి, మార్చి 26 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా ఏనుగల్లు గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనపై గ్రామ సర్పంచ్ తొర్రి పద్మ వివరణ ఇచ్చారు. దన్ మెట్టు ప్రాంతానికి చెందిన పురోహితులు గడ్డి మందు త్రాగిన ఘటనతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అలాగే, గతంలో దన్ మెట్టు ప్రాంతంలో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించబడిన విషయం వాస్తవమేనని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతం మల్యా తండా గ్రామ పరిధిలోకి వస్తుందని చెప్పారు.
ఈ ఏడాది శ్రీరామనవమి ఉత్సవాలను ఏనుగల్లు గ్రామంలోని హనుమాన్ గుడి ప్రాంగణంలో నిర్వహించాలని గ్రామస్తులు సమక్షంలో నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఎండోమెంట్ పురోహితుడు కాగితాల రాము ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణకు ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామస్తుల సమన్వయంతో ఉత్సవాలను శాంతియుతంగా, ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ తొర్రి పద్మ వెల్లడించారు.

# పోలీస్ ప్రమోషన్స్ లో పరేషాన్

### మల్టీజోన్-1,జోన్-2 వారికి నష్టం

### హైదరాబాద్, సైబరాబాద్ రేంజ్లో వేకన్సీ అవకాశాలు

### జూనియర్లకు సెల్యూట్ కొట్టే పరిస్థితులు

### ట్రైనింగ్ నుండే సీనియార్టీని ఫిక్స్ అప్ చేయాలి

### 2017 నుండి ఏఆర్ నుంచి సివిల్‌కు కన్వర్షన్ పెండింగ్

### డిపార్ట్మెంట్ లోపాలను ఎత్తి చూపిన ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 26(విజన్ ఆంధ్ర) :** ఒకే రాష్ట్రంలోని,ఒకే డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న అధికారుల పదోన్నతులపై వివక్షత కొనసాగుతోంది. జోన్ల వారిగా పని చేస్తున్న ఒకే బ్యాచ్ లో శిక్షణ పొందిన వారికి సీనియార్టీ ప్రకారం ప్రమోషన్స్ లభించకుండ, జోన్ల వారిగా ఖాళీ అయ్యే పోస్టులను బట్టి పదోన్నతులు కల్పించే సిస్టం కొనసాగింపుతో అంతరాలు పెరుగుతున్నాయి. జూనియర్లకు ప్రమోషన్స్ లభించడంతో సీనియర్లు సెల్యూట్ కొట్టే విషమ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇదంతా క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకొనే పోలీస్ శాఖలో తారతమ్యా,బేధాలు నెలకొంటున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నాయి...పాలకులు, అధికారులు మారుతున్నారు తప్ప...పోలీస్ డిపార్ట్మెంట్ లోని లోపాలను సరిదిద్దే ప్రయత్నాలు చేపట్టడం లేదు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డేయే హోమ్ మినిష్టర్ వ్యవహారాలు చూస్తుండటంతో మరొకసారి పోలీస్ శాఖలోని లోటుపాట్లను విశ్రాంత ఐపీఎస్ ఆఫీసర్ కె ఆర్ నాగరాజు ఎత్తి చూపారు. గురువారం శాసనసభలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజుమల్టీజోన్-1, జోన్-2 పోలీస్ అధికారుల పదోన్నతుల విషయంలో జరుగుతున్న అన్యాయాలను ప్రస్తావించారు. పోలీస్ శాఖలో జోన్ల వారిగా కొనసాగుతున్న ప్రమోషన్ల వల్ల ఒకే రాష్ట్రంలోని,ఒకే బ్యాచ్ వారికి సమాన ప్రమోషన్స్ లభించక కొనసాగుతున్న అసమానతల అంశంపై అసెంబ్లీలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సభ దృష్టికి తీసుకువచ్చారు. పోలీస్ డిపార్ట్మెంట్ ప్రమోషన్ల విషయంలో మల్టీజోన్-1, జోన్-2 వారి కంటే హైదరాబాద్, సైబరాబాద్ రేంజ్లో పని చేసే పోలీస్ ఆఫీసర్స్ కు వేకెన్సీ అవకాశాలు ఎక్కువగా లబిస్తూ పదోన్నతులు పొందుతున్న విషయాలను ఎత్తి చూపారు.



హైదరాబాద్, సైబరాబాద్ జోన్స్ లో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులకు తొందరగా ప్రమోషన్లు వస్తున్నాయన్నారు.
ప్రమోషన్స్ పొంది సిఐలు, డిఎస్పీలు కాగానే సేమ్ బ్యాచ్ లో ఉన్న మల్టీజోన్-1, జోన్-2 పోలీస్ అధికారులకు తప్పని పరిస్థితుల్లో సెల్యూట్ కొట్టే విషమ పరిస్థితులు ఎదురై ఇబ్బందులు,అవమానాలు పడుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో తాను పోలీస్ శాఖలో పని చేశానని, ఈ అంశంపై అప్పుడే మాజీ ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశామని గుర్తు చేశారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిసి వినతిపత్రం అందజేశామని పేర్కొన్నారు. ట్రైనింగ్ నుండే సీనియార్టీని ఫిక్స్ అప్ చేస్తే, అంతరాలు,అసమానతలు తొలగి పోతాయన్నాయన్నారు.
మహారాష్ట్ర, చెన్నై రాష్ట్రాలు అనుసరిస్తున్న పద్ధతులను తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఆచరిస్తే ప్రమోషన్స్ పై ఉన్న అపోహలు తొలగిపోయి పోలీస్ డిపార్ట్మెంట్లో పని చేసే అధికారులందరికి సమాన న్యాయం చేకూరుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు సూచించారు. ఈ అంశంపై ఉన్న ఫైల్ పెండింగ్లో ఉందని, వెంటనే అంశంపై తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే ఏఆర్ నుంచి సివిల్‌కు కన్వర్షన్ అయ్యే కానిస్టేబుళ్ల అంశం కూడా 2017 నుంచి పెండింగ్ లోనే ఉందని ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఎత్తి చూపారు. దీనిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు.

# ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

### చెన్నారవుపేట పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్





**చెన్నారావుపేట, మార్చి 26(విజన్ ఆంధ్ర) :**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి చెన్నారవుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు పాల్గొన్నారు. కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని రోగుల నమోదు పుస్తకం, హాజరు నమోదు పుస్తకం, ఔషధ నిల్వలు, ఆసుపత్రి పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని సిబ్బందిని ఆదేశించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామ స్థాయి సిబ్బంది సహకారంతో పరిసరాల్లో పరిశుభ్రత చర్యలను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, కలెక్టర్ సూచనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుని పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను సమయానుకూలంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సరోజ, వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నారం షరీఫ్ తైబజార్ వేలం పాట రెండవ సారి వాయిదా

**పర్వతగిరి మార్చి 26 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామం లో రెండవ సారి తైబజార్ వేలం పాట గ్రామ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ , ఎంపివో శేషంజనేయులు అధ్వర్యం లో అన్నారం గ్రామ ప్రజల సమక్షం లో మార్చి 26 గురువారం తైబజార్ వేలం పాట నిర్వహించారు మొన్న మార్చి 24 వ తారీకున మొదటి రోజు 5 గురు వేలం పాటలో పాల్గొన్నారు. 1. ఎస్ కె.సద్రిన్ సాలెహ 2. ఈరగాని సాంబయ్య 3. మోటపోతుల సుదర్శన్ 4. ఈరగాని మధు 5. కనుకుట్ల అశోక్ మొదటి వేలం పాట లో పాల్గొన్నారు మార్చి 26 గురువారం రెండవ పాట నిర్వహించారు ఈ రెండవ పాటలో మరో ఇద్దరు వేలం పాటలో పాల్గొన్నారు 1. గుడుగు సారయ్య 2. భాషబోయినా వీరస్వామి మొత్తం 7 గురు వేలం పాటలో పాల్గొన్నారు. నేడు గౌడుగు సారయ్య 33 లక్షల 5 వేలు పాడారు, రెండవ పాట దారులు ఈరగాని మధు 33లక్షల 10 వేలు పాడారు.మిగతా వారు వేలం పాట పడలేదు



గ్రామ పంచాయతీ వారికీ అప్సట్ ప్రైజ్ రానందున మూడవ సారి మార్చి 28 శనివారం రోజు వరకు వాయిదా వేయాడం జరిగిందని తిరిగి మార్చి 28 వేలం జరుగుతుందని మండల పంచాయతీ అధికారి శేషంజన్ స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహినుద్దీన్ , కారోబార్ గుండా యాకయ్య , గౌడుగు సారయ్య అబర్ల రాజ్ కుమార్ ఈరగాని అఖిల్ గౌడుగు వినయ్ ఎస్ కె.బాషుమియా , గౌడుగు రమేష్ , కొండేటి రామచంద్రు , గాడిపెల్లి రాజబాబు , ముంజంపెల్లి రాజు, రంపే సోములు , గజ్జి మహేందర్ , కనుకుట్ల మహేందర్ , ఎస్ కె.షోనీ ఎండీ యాకుబ్ , ఎండీ షేబ్బీర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగల్లులో రాజకీయాల నడుమ పూజారి ఆత్మహత్య యత్నం

**పర్వతగిరి, మార్చి 26 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో రాజకీయాల నడుమ ఓ పూజారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనస్థానికంగా చర్చనియాంశంగా మారింది.వివరాల్లోకి వెళ్ళితే ఏనుగులు గ్రామానికి చెందిన వెంకటాచార్యులు గత 30 సంవత్సరాలుగా పురోహిత్యం చేస్తున్నారు ఇటీవల ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని చెప్పే పంచాంగం విషయంలో వివాదం తలెత్తింది ఈ వివాదం కాస్త రాబోయే శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవానికి తనకు బదులుగా మరో పూజారిని నియమిస్తారని భయంతో వెంకటసారీలు మనస్థాపానికి గురైనారు గ్రామానికి చెందిన ఓ టిఆర్ఎస్ నాయకుడికి ఇంటిదగ్గర గత 17 సంవత్సరాలుగా ఉగాది పంచాంగం నిర్వహిస్తున్నారని ఈ సంవత్సరం గ్రామంలోని బొడ్రాయి వద్ద నిర్వహించాలని గ్రామస్తులు సూచించారు సర్పంచ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు కూడా బొడ్రాయి వద్ద పంచాంగం నిర్వహించాలని పురోహితుడికి సమాచారం ఇచ్చారు అయినప్పటికీ ఆయన బొడ్రాయి వద్ద కాకుండా టిఆర్ఎస్ నాయకుడి ఇంటి వద్దనే పంచాంగం నిర్వహించారని ఆరోపణలు వచ్చాయి అనంతరం కాంగ్రెస్ నాయకులకు పంచాంగం చెప్పటం లేదని వారు పూజారిని



ప్రశ్నించడం జరిగిందని సమాచారం ఇదే సమయంలో ఏనుగలు శివారు బాల్య తండా పరిధిలోని హనుమాన్ దేవాలయం ఉమ్మడి గ్రామపంచాయతీలో ఉండగా ప్రస్తుతం పంచాయతీలు వేరు కావడం వలన శ్రీరామనవమి వేడుకలను వేరువేరు ప్రవేశాల్లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు గుట్టపై మల్య తండా సర్పంచు ఆధ్వర్యంలో ఏనుగల్లు గ్రామంలోని సత్యమ్మ గుడి ప్రాంగణంలో ఏనుగల్లు సర్పంచ్ పద్మ ఆధ్వర్యంలో వేడుకలు జరుపనున్నట్టు ప్రకటించారు ఈ క్రమంలో ఏనుగల్ గ్రామానికి చెందిన మరో పూజారిని నియమించనున్నట్లు సోషల్ మీడియాలో ప్రసారం జరగడంతో వెంకటాచార్యులు తీవ్ర మనస్థాపానికి గురై దీంతో బుధవారం గ్రామ బొడ్రాయి వద్ద పురుగుల మందు త్రాగి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడ్డారు వెంటనే గ్రామస్తులు ఆయనను హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం ఆయనకు చికిత్స కొనసాగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# సీకే తండా సర్పంచ్, కార్యవర్గానికి మాజీ మంత్రి సన్మానం

**పర్వతగిరి, మార్చి 26 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండలం సీకే తండా సర్పంచ్ వార్డు సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు , వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ గురువారం పర్వతగిరి మండలం సీకే తండాను పర్యటించి బీఆర్ఎస్ గ్రామ సర్పంచ్ దారావత్ లక్ష్మి బాలాజీ ఉ వార్డు సభ్యులను, పార్టీ నాయకులను శాలువాతో సత్కారిచారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కేసీఆర్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి పాలన వరకు ప్రతి దశలో ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన లేకపోతే తెలంగాణ రాష్ట్రం సాధ్యమే కాదని చెప్పాలి. తెలంగాణ ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం అందించిన గొప్ప మహనీయుడు కేసీఆర్ " అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మరియు మాజీ ఎమ్మెల్యే గారితో యం. మనోజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఏయంసి డైరెక్టర్స్ బోయినపెల్లి



యుగేందర్ రావు, పట్టపురం ఏకాంతం గౌడ్, జిల్లా యాదవ సంఘ నాయకులు చీమల బిక్షపతి,సర్పంచ్ ఎర్పుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు సంపెల్లి శోభ పరమేశ్వర్ రావు, కొల్లూరి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు,మండల నాయకులు బొట్ల మధు, పిండి వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు చిరుత విజయ్, దొమ్మటి రాజు, స్థానిక నాయకులు బాలు, వీరన్న నాయక్, బద్రునాయక్,మండల నాయకులు యూత్ మరియు సోషల్ మీడియా నాయకులు దబ్బేట నరేష్, చిన్నపెల్లి అజయ్ తదితరులు ఉన్నారు .

## ఇసుక విక్రయానికి అనుమతులివ్వాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**పర్వతగిరి మార్చి 26 ( విజన్ ఆంధ్ర ) :** శాసనసభలో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో ఆకేరువాగు ప్రవహిస్తూ ఉంటుందని, ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల మీదుగా మహబూబాబాద్ నుండి వెళ్లి గోదావరిలో కలుస్తుందని, వాగులో ఇసుక ఉండదని, కానీ వర్షాకాలంలో వాగు సమీపంలోని పొలాల్లో మేట వేసిన మట్టి, ఇసుకను ఫిల్టర్ చేసి అమ్ముకుంటూ ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల్లోని సుమారు 5,000 కుటుంబాలు జీవనోపాధిని సాగిస్తాయని, ఆ ఫిల్టర్ చేసిన ఇసుకతో ఇల్లులు కూడా కట్టరని, టైల్స్ కింద వేయడానికి, బాత్రూంలు కట్టేందుకు, ఇతర పనులకు ఆ ఇసుకను ఉపయోగిస్తారని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఇంటర్ చేసిన ఇసుకను ఒక ట్రాక్టర్ అమ్మితే వెయ్యి రూపాయలు వస్తుందని, ఎక్కువగా దళితులు, ఎస్టీలు, బీసీలు ఫైనాన్స్ ద్వారా ట్రాక్టర్లు తీసుకొని ఇసుక అమ్ముకుంటూ ఉండేవారని, ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ అంశంపై పాలసీను తీసుకొని వచ్చి వారికి అనుమతిని ఇస్తే 5,000 కుటుంబాలు తమ జీవనోపాధిని తిరిగి కొనసాగిస్తాయని, ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం..మిల్స్ కాలనీ ఎస్ఐ సస్పెన్షన్

### సీపీ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ...



**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 26(విజన్ ఆంధ్ర) :**మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సురేష్‌పై సస్పెన్షన్ వేటు పడింది. విధుల్లో నిర్లక్ష్యం, ఇతర ఆరోపణల నేపథ్యంలో చర్యలు తీసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐపై వచ్చిన ఫిర్యాదులపై అధికారులు విచారణ జరిపారు. ఆరోపణలు నిజమని తేల్చారు. విచారణ నివేదికను సీపీ సన్ ప్రీత్ సింగ్‌కు సమర్పించారు. నివేదిక ఆధారంగా శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు చేపట్టారు. బుధవారం రాత్రి సీపీ సన్ ప్రీత్ సింగ్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఐ సురేష్‌ను విధుల నుండి తప్పించారు.

## కొండా సుష్మిత జన్మదిన వేడుకలు



**వరంగల్ /గీసుకొండ మార్చి26(విజన్ ఆంధ్ర) :** కొండా దంపతుల కుమార్తె కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు గీసుగొండ మండలం లో నిర్వహించారు.మండలంలోని మరియాపురం క్రాస్ రోడ్డు వద్ద జిల్లా కాంగ్రెస్ నాయకులు, రాంపూర్ సర్పంచ్ రడం భరత్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో గీసుగొండ సర్పంచ్ వీరగొని రాజ్ కుమార్,నాయకులు అల్లం మర్రెడ్డి, మనుగొండ సర్పంచ్ పేర్ల శ్రవణ్,సూర్య తండా సర్పంచ్ రాఘవేంద్ర, దస్రు తండా సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి,మండల నాయకులు,వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.